తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం
సూర్యాపేట
యాదాద్రి భువనగిరి
శుక్రవారం
28 మార్చి 2025
పేజీలు : 8



# సెర్ఫ్ లక్ష్యాల సాధనకు కట్టుదిట్టమైన చర్యలు



- ★యాసంగి ధాన్యం కొనుగోలుకు ఐకెపి కేంద్రాల సంఖ్య గణనీయంగా పెంచాలి
- ★పెండింగ్ కమీషన్ బకాయిలు ఐకెపి కేంద్రాలకు చెల్లించేలా చర్యలు
- ★స్టిచ్చింగ్ కేంద్రాల ద్వారా ప్రైవేటు ఆర్డర్లు సైతం చేపట్టాలి
- ★నవంబర్ వరకు జిల్లా సమైక్య భవనాల నిర్మాణం పూర్తి చేయాలి
- ★సెర్ఫ్ కార్యక్రమాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన పంచాయతీ రాజ్ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్

**భువనగిరి కలెక్టరేట్, మార్చి 27 (జనంసాక్షి)**
యాసంగి ధాన్యం కొనుగోలు కు, సర్ఫ్ ద్వారా ఏర్పాటు చేయబోయే ఐకెపి కేంద్రాల సంఖ్య గణనీయంగా పెంచాలని, రాష్ట్ర ముఖ్యమంత్రి నిర్ణయించినట్లు, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్ వెల్లడించారు.గురువారం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి, సెర్ఫ్ కార్యక్రమాల పై సెర్ఫ్ సీఈఓ డి. దివ్య తో కలిసి జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ హనుమంత రావు, రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి తో వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి మాట్లాడుతూ సెల్ఫ్ సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను సాధనకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రస్తుతం 33 శాతం ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఈ సీజన్ నుంచి 50 శాతానికి పెంచేలా ప్రతిపాదనలు తయారు చేయాలని అన్నారు.

జిల్లాలలో ఇతర శాఖల ద్వారా ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాలు చేయలేని పక్షంలో ఆ కేంద్రాలను ఐకెపి లకు బదిలీ చేయాలని, అదనపు వరి ధాన్యం దిగుబడి నేపథ్యంలో నూతన కేంద్రాల ఏర్పాటు సైతం స్వశక్తి మహిళా సంఘాలచే ప్రారంభించాలని కలెక్టర్ లకు తెలిపారు. ఐకెపి కొనుగోలు కేంద్రాలకు అవసరమైన తేమ శాతం యంత్రాలు, ప్యాడి క్లీనర్లు, వేయింగ్ యంత్రాలు, ఇతర సామాగ్రి అందించాలని అన్నారు.

నూతనంగా ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాల మహిళా సంఘాల సభ్యులకు అవసరమైన శిక్షణ అందించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేసినందుకు పౌరసరఫరాల శాఖ నుంచి రావాల్సిన కమీషన్ మహిళా సంఘాలకు అందడం లేదని దీనిపై జిల్లా స్థాయిలో కలెక్టర్లు సమీక్ష నిర్వహించి పెండింగ్ కమీషన్ చెల్లింపులు పూర్తయ్యేలా చూడాలని, గన్ని బ్యాగులు రీకన్సిలేషన్ ప్రక్రియ చేపట్టాలని అన్నారు. స్వశక్తి మహిళా సంఘాలచే రైస్ మిల్లుల ఏర్పాటు ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. పౌర సరఫరాల శాఖ, సెర్ఫ్ సమన్వయంతో భారత ఆహార సంస్థకు బియ్యం సరఫరా చేసే దిశగా కార్యాచరణ తయారు చేసుకోవాలని అన్నారు. దివ్యాంగులకు యూ.డి.ఐ.డి. కార్డుల జారీ ప్రక్రియ వేగవంతం చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా సమీక్షించి దివ్యాంగులకు నిర్ధారణ పరీక్షల నిర్వహణ కోసం

మిగతా 2లో



## కరాటేతో క్రమశిక్షణ అలవడుతుంది

### కల్లూరు లో గ్రీన్ ఫీల్డ్ మినీ స్టేడియంలో కరాటే పోటీలు ప్రారంభం

**కల్లూరు మార్చి 27(జనంసాక్షి)**
కల్లూరు మండల స్థాయి ఝాన్సీ లక్ష్మీబాయి సెల్ఫ్ డిఫెన్స్ ట్రైనింగ్ సెక్షన్ లో భాగంగా కల్లూరు లోని గ్రీన్ఫీల్డ్ మినీ ఇండోర్ స్టేడియంలో గురువారం కరాటే పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలను జిల్లా గర్ల్ చైల్డ్ డెవలప్మెంట్ ఆఫీసర్ తులసి ముఖ్యఅతిథిగా పాల్గొని స్థానిక ఎంఈఓ పత్తిపాటి నివేదితతో కలిసిప్రారంభించారు. కల్లూరు మండలం లోని 12 పాఠశాలల నుంచి ఖమ్మం జిల్లా విద్యాశాఖ వారు ఎంపిక చేసినటువంటి 120 మందికరాటే ప్లేయర్స్ ను ఆహ్వానించి పోటీలు నిర్వహించారు.ఈ పోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచి విజయం సాధించిన వారికి గోల్డ్ మెడల్ సిల్వర్ మెడల్ బ్రాంచ్ మోడల్ అందించడం జరిగినది. ఈ పోటీలను విజయవంతం చేయటానికి వచ్చినటువంటి 120 మంది క్రీడాకారులకు 20 మంది కరాటే మాస్టర్లు వ్యాయామ ఉపాధ్యాయులకు విద్యార్థి గోబుల్ ఫౌండేషన్. ట్రస్ట్ బయన్నగూడెం నిర్వాహకులు ఆళ్ల రంగారావు నరసింహారావు ఆధ్వర్యంలో భోజన సదుపాయం ఏర్పాటు చేశారు .

మిగతా 2లో



## ఎమ్మెల్యే బాలు నాయకు మంత్రి పదవి కేటాయించాలి

### నజీర్ మౌలానా

**కొండమల్లేపల్లి, మార్చి 27 ( జనంసాక్షి ) :**
దేవరకొండ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా 30 వేల భారీ మెజార్టీతో గెలిచిన నేనావత్ బాలు నాయక్ కు తెలంగాణ క్యాబినెట్ లో మంత్రి పదవి ఇవ్వాలని కొండమల్లేపల్లి జమియత్ ఏ ఉలేమా హింద్ మండల అధ్యక్షులు నజీర్ మౌలానా ఖాస్మి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నల్లగొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గం లో గిరిజన లంబాడా సామాజిక వర్గానికి చెందిన సీనియర్ రాజకీయ నాయకుడు, రాజకీయంగా అంచలంచెలుగా ఎదుగుతూ

మిగతా 5లో



## దేవరకొండ ఈద్గా ను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్

**దేవరకొండ, మార్చి 27(జనంసాక్షి)**
పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు జరిపే ఈద్గా ను గురువారం లిఈద్గా కమిటీ అధ్యక్షులు సయ్యద్ అజీమోద్దీన్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మహ్మద్ రహత్ అలీ, లతో కలిసి దేవరకొండ మున్సిపల్ కమిషనర్ ఎస్ సుదర్శన్లి ఈద్గా ను పరిశీలించారు. ఈద్గా పరిసరాల పరిశుభ్రత, మరియు పార్కింగ్ స్థలం తో పాటు నీటి సౌకర్యం, మౌలిక వసతులు గురించి పరిశీలించారు, ఈద్ ఉల్ ఫీతర్ నమాజ్ సందర్భంగా ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తామన్నారు, వారి వెంట కమిటీ ప్రధాన కార్యదర్శి ఎండి ఇలియాస్ పటేల్ ఉపాధ్యక్షులు మహ్మద్ ఖదీర్ (సాలర్) మార్కెట్ డైరెక్టర్ సయ్యద్ దస్తగిర్, మహ్మద్ ఖాజా మైనొద్దీన్, ఏ ఇ రాజు లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం పంపిణీకి సర్వం సిద్ధం

### తహసిల్దార్ అనిల్ కుమార్



**తిరుమలగిరి (సాగర్) జనవరి 27, (జనంసాక్షి ):**
ఉగాది పర్వదినాన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న , పేదలకు ఉచిత సన్న బియ్యం పథకం అమలుకు ఏర్పాట్లు పూర్తి చేశామని తిరుమలగిరి సాగర్ తహసిల్దార్ అనిల్ కుమార్ అన్నారు . గురువారం తహసిల్దార్ కార్యాలయంలో ఆయన రేషన్ డీలర్లతో సమావేశం ఏర్పాటు చేశారు . ఈ సందర్భంగా రేషన్ డీలర్లకు సన్న బియ్యం పంపిణీ పై విధివిధానాలను తెలిపారు . బియ్యం పంపిణీలో నిర్లక్ష్యం వహించవద్దని, ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వం అందించే సన్నబియ్యాన్ని, నిత్యవసర సరుకులను సకాలంలో సరఫరా చేయాలని సూచించారు .ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ నాగమణి, గిర్దావర్లు లక్ష్మీకాంత్, లక్ష్మీనరసింహారావు వీరితోపాటు మండల రేషన్ డీలర్ల అధ్యక్షుడు జటావత్ దత్తు, డీలర్లు మధుసూదన్, హనుమ ,నరసింహ , మన్యా నాయక్, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భీమ జ్యువెలర్స్ ఆధ్వర్యంలో గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ తేజ పుట్టినరోజు వేడుకలు

**అన్ని దానాలకంటే అన్నదానం గొప్పది: బ్రాంచ్ డిప్యూటీ మేనేజర్ లింగ స్వామి**




**ఖమ్మం, మార్చి 27 (జనంసాక్షి)**
ఖమ్మం భీమ జ్యువెలర్స్ ఖమ్మం బ్రాంచ్ మేనేజర్ భూక్య సురేందర్ ఆధ్వర్యం లోగ్లోబల్ స్టార్ రామ్ చరణ్ తేజ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అన్నం ఫౌండేషన్ లో 200 మ%శీ%ధి కి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమం లో బ్రాంచ్ మేనేజర్ భూక్య సురేందర్ మాట్లాడుతూ పుట్టినరోజు వేడుకలు ఆడంబరంగా జరుపుకోకుండా పేదలకు సహాయం చేస్తే అందులో ఉన్న తృప్తి మరెందులోనూ ఉండదన్నారు. బ్రాంచ్ డిప్యూటీ మేనేజర్ లింగ స్వామి మాట్లాడుతూ అన్ని దానాలకంటే అన్నదానం గొప్పది, ఎందుకంటే అది ఒక వ్యక్తికి జీవనానికి అవసరమైన ఆహారాన్ని అందిస్తుంది, ఇది మిగిలిన దానాలకంటే ఎంతో విశిష్టమైనదిఅని అయన అన్నారు ఈ కార్యక్రమం లో అలీమ్ , మార్కెటింగ్ కోఆర్డినేటర్ అడెపు చంద్రశేఖర్, కిషోర్, అనురాధ,సిబ్బంది పాల్గొన్నారు.

## పంట వైవిధ్యకరణతో వరికి బదులుగా ఆరుతడి పంటలపై రైతు శిక్షణ కార్యక్రమం

**చింతకాని, మార్చి 27(జనంసాక్షి)**
చింతకాని మండల పరిధిలోని బస్వా పురం రైతు వేదిక నందు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వ విద్యాలయంకు చెందిన అఖిల భారత సమన్వయ పరిశోధన సంస్థ- సమగ్ర వ్యవసాయ పద్ధతుల విభాగం రాజేందర్ నగర్ వ్యవసాయ పరిశోధన సంస్థ, మధిర శాస్త్ర వేత్తలు(మధిర వ్యవసాయ పరిశోధన సంస్థ ) నేతృత్వంలో రైతులకు ఆరుతడి పంటల సాగు పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ ప్రాజెక్ట్ భారతదేశంలో 75 జిల్లాలో అమలు అవుతున్నది. అందులో భాగంగా చింతకాని మండలంకు చెందిన రామకృష్ణాపురం, బస్వాపురం, రాఘవపురం కి చెందిన 109 మంది రైతులను ఎంపిక చేసి వరికి బదులుగా ఆరుతడి పంటలైన మొక్కజొన్న, పెసర మరియు మినుము పంటలను సాగు చేయించడం, జీరో టిల్లేజ్ పద్ధతిలో మొక్కజొన్న వేసినప్పుడు వరికన్నా హెక్టారుకు రూ29,000/- అదనంగా నికరాదాయం రావటమే కాకుండా 47% నీటి వినియోగం తగ్గటం జరిగింది అని, అదే విధంగా పెసర మరియు మినుము వేసినప్పుడు పెసర పంటలో 8.3% అదనంగా నికరాదాయ దాయం రావటం జరిగింది. అలాగే మినుము



పంటలో 11.3%, నికరాదాయం 'వచ్చిందని రైతులు తెలియజేశారు. అంతేకాకుండా 68.73% నీటి వినియోగం తగ్గిందని , వాటి పూర్తి ఫలితాలను రైతులు వివంచారు. డా. ఎమ్ గోవర్ధన్, ప్రాధాన శాస్త్ర వేత్త , హెడ్ సమగ్ర వ్యవసాయ పరిశోధన సంస్థ వారు వరికి బదులుగా ఆరుతడి పంటల సాగు ఫలితాల గురించి వివరించారు. డా. సి. హెచ్ ప్రగతికుమారి మాట్లాడుతూ యాసంగికి మొక్క జొన్న సాగు ఎంత లాభదాయకమో వివరించారు. వ్యవసాయ పరిశోధనస్థానం అధిపతి, ప్రధాన శాస్త్రవేత్త డా రుక్మిణిదేవి మాట్లాడుతూ వరికి బదులుగా అధిక దిసబడినిచ్చే మేలైన మొక్క జొన్న రకాల గురించి,అపరాల గురించి వివరించారు. వ్యవసాయ సహాయ సంచాలకులు మధిర, విజయ్ చంద్ర ఆరుతడి పంటల యాజమాన్య పద్ధతులు, రైతుల సందేహాలు విపులంగా వివరించారు. శాస్త్ర వేత్తలు భరత్ అపరాలలో మేలైన యాజమాన్య పద్ధతులు గురించి , కె నాగస్వాతి కీటకాలు, చీడపీడలు , యాజమాన్యం, వాటి నిర్మూలన పద్ధతులు గురించి వివరించారు ఈ కార్యక్రమం లో వ్యవసాయ అధికారి.ఎస్ మానస, వ్యవసాయ విస్తరణ అధికారి ఆయోషా, వినయ్, ప్రొఫెషనల్ సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.

## మార్క్ ఫెడ్ ద్వారా మొక్కజొన్న కొనుగోలు చేయాలి

◆మొక్కజొన్నకు గిట్టుబాటు ధర కల్పించాలి

◆సిపిఐ మండల కార్యదర్శి ఆనందరావు



బోనకల్, మార్చి 27,( జనంసాక్షి):
మార్క్ ఫెడ్ ద్వారా మొక్కజొన్న కొనుగోలు చేయాలని, మొక్కజొన్నకు గిట్టుబాటు ధర కల్పించాలని సిపిఐ మండల కార్యదర్శి యంగర ఆనందరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ముష్టికుంట్ల గ్రామంలో ఏఐకేఎస్ మండల అధ్యక్షులు కొంగర భాస్కర రావులతో కలిసి ఆయన కల్లాల్లో ఎండబోసిన మొక్కజొన్నలను ఆదివారం పరిశీలించి రైతుల సమస్యలు తెలుసుకున్నారు. ఇప్పటికే మిరప పంటకు గిట్టుబాటు ధర రాక రైతులు ఆత్మహత్య చేసుకుటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సన్న వడ్లకు ఇప్పటికీ బోనస్ ఇవ్వడంలో ప్రభుత్వ%శీ% విఫలం చెందిందని విమర్శించారు. ఇప్పటికైనా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై ప్రభుత్వం దృష్టి సారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట సిపిఐ శాఖ కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశ్వర్లు, చిరునోముల గ్రామ కన్వీనర్ గుంపుల జయరాజు, రైతులు బొడ్డుపల్లి రామారావు, , రైతులు బొడ్డుపల్లి సత్యం, బాబురావు తదితరులున్నారు.

## కరాటేతో క్రమశిక్షణ అలవడుతుంది

ప్రభుత్వ ఉన్నత పాఠశాల హిందీ ఉపాధ్యాయులు పిల్లలకు స్వీట్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్రీడల నిర్వహణ కార్యదర్శి ఫిజికల్ డైరెక్టర్ బోడా భీమా ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్పసుపులేటి వీర రాఘవయ్య , పి డి పి ఈ టి లు కే రాధాకృష్ణ జీ రమాదేవి తులసి త్రివేణి పద్మ అప్పారావు కరాటే మాస్టర్ రేపల్లె బాలకృష్ణ పవన్ కుమార్ విద్యార్థులు పాల్గొన్నారు.

## సెర్ప్ లక్ష్యాల సాధనకు కట్టుదిట్టమైన చర్యలు



స్లాట్ బుకింగ్ ప్రక్రియ ప్రారంభించాలని అన్నారు.
నిర్ధారణ క్యాంపుల నిర్వహణ కోసం ఆసుపత్రిలో అవసరమైన సదుపాయాల కల్పనకు ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ లకు సూచించారు. దివ్యాంగులకు ప్రభుత్వ కార్యాలయాల్లో అవసరమైన వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని, అవసరమైన నిధులు విడుదల చేయడం జరుగుతుందని అన్నారు.కుటుంబంలో వృద్ధాప్య పింఛన్ పొందుతున్న వృద్దులు ఎవరైనా మరణిస్తే, వారి జీవిత భాగస్వామికి అర్హత ఉంటే వెంటనే పెన్షన్ మంజూరు చేయాలని కలెక్టర్ లకు సూచించారు.
డిఆర్డిఓ, ఎంపిడిఓ, పంచాయతీ కార్యదర్శి, మున్సిపల్ కమీషనర్లతో సమావేశం నిర్వహించి ఇటువంటి కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు.
3 నెలలు ఫించన్ తీసుకోని లబ్దిదారులు వలస వెళ్లినట్లు సిస్టమ్ నమోదు చేస్తుందని అన్నారు. వలస వెళ్లినట్లు నమోదు అయిన వివరాలను అధికారులు పరిశీలన చేసుకొని పెన్షన్ తీసుకోక పోవడానికి గల కారణాలు తెలుసుకోవాలని, లబ్ధిదారులు మరణిస్తే వివరాలను అప్ డేట్ చేయాలని అన్నారు.ప్రతి ప్రభుత్వ పాఠశాలను స్వశక్తి మహిళా సంఘాలతో ట్యాగింగ్ చేసి స్కూల్ యూనిఫాం కుట్టు ప్రక్రియ సకాలంలో జరిగేలా చూడాలని అన్నారు. స్కూల్ యూనిఫాం కుట్టు పనులకు సంబంధించి అవసరమైన కటింగ్ మిషన్, ఇతర పరికరాలు సిద్ధం చేసుకోవాలని, మహిళా సంఘాల ద్వారా కుట్టు పనులు వేగవంతం అయ్యేలా చూడాలని, జూన్ నెల వరకు ఈ పనులు పూర్తి కావాలని అన్నారు.
స్కూల్ యూనిఫామ్ కుట్టు పనులకు సంబంధించి కూలీ క్రింద 50 రూపాయలు మాత్రమే వచ్చినట్లు మహిళా సంఘాల సభ్యులు చెబుతున్నారని, దీనిని క్షేత్రస్థాయిలో కలెక్టర్లు పరిశీలన చేసి పెండింగ్ చెల్లింపులకు సంబంధించిన బిల్లులు సమర్పించేలా చూడాలని, ప్రభుత్వానికి సమర్పించిన ప్రతి బిల్లు చెల్లింపు పూర్తవుతుందని అన్నారు.
స్వశక్తి మహిళ సంఘాల ద్వారా సృష్టించబడిన స్టిచ్చింగ్ సెంటర్ లు పూర్తి స్థాయిలో వినియోగించేలా ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు.
ప్రభుత్వ పాఠశాలలు అంగన్వాడీ కేంద్రాలకు యూనిఫామ్ కుట్టిన తర్వాత ప్రైవేట్ గా కూడా కుట్టు పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ బంకులను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి నిర్ణయించారని, ముందుగా జిల్లా స్థాయిలో పెట్రోల్ బంకుల ఏర్పాటుకు అనువైన భూములు గుర్తించాలని అధికారులకు సూచించారు. అసెంబ్లీ నియోజకవర్గాలు, మండల కేంద్రాల స్థాయిలలో కూడా పెట్రోల్ బంకుల ఏర్పాటుకు కార్యాచరణ ఉంటుందని ఆయన అధికారులకు తెలిపారు. మహిళలచే చేపట్టే పెట్రోల్ బంక్ లలో ఎలక్ట్రిక్ వాహనాల చార్జింగ్ స్టేషన్, పిల్లలు ఆడుకునేందుకు ఆట స్థలం, క్యాంటీన్, చిన్న హెూటల్ ఏర్పాటు చేసేందుకు వీలుగా ఉండాలని అన్నారు. మహిళా శక్తి మాల్స్ ఏర్పాటు కూడా అవకాశాలు కల్పించాలని అన్నారు. జిల్లా సమాఖ్య భవన నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు.
ఇందిరా మహిళా శక్తి బజార్ కింద షాప్స్ ఏర్పాటుకు ప్రతి జిల్లాకు లక్ష్యాలు నిర్దేశించడం జరిగిందని అన్నారు. ఇందిరా మహిళా శక్తి బజార్ లలో ప్రజలకు అవసరమైన సామాగ్రి అందుబాటులో ఉండాలని, బజార్ ఎల్లప్పుడూ ప్రజలతో కిటకిటలాడేలా ఏర్పాటు చేయాలని అన్నారు.
జిల్లాలలో వివిధ సమయాలలో నిర్వహించిన తనిఖీలలో అవకతవకలు గమనించి లైసెన్స్ రద్దు చేసిన పెట్రోల్ బంక్ లను మహిళా సంఘాలకు కేటాయించాలని అన్నారు. మహిళా సంఘాల సభ్యులకు ప్రమాద బీమా, సాధారణ బీమా పథకం ప్రభుత్వం అమలు చేస్తుందని, మరణించిన మహిళా సంఘాల సభ్యుల సరైన డాక్యుమెంట్ లను పరిశీలించి సరైన లబ్ధిదారులకు ఈ సహాయం అందేలా చూడాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా సమీక్షించి జిల్లాలో ఎంతమంది మహిళా సంఘాల సభ్యులు మరణించారు, వారిలో ఎంత మందికి ప్రమాద బీమా, సాధారణ భీమా అమలు అవుతుంది పరిశీలించి సంబంధిత లబ్ధిదారులకు సహాయం అందజేయాలని అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా పౌర సరఫరాల అధికారి వనజాత , డి.ఈ.ఓ. సత్యనారాయణ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలే ఎజెండాగా పని చేద్దాం

## కూసుమంచి వర్కింగ్ జర్నలిస్టులు..

- ◆ మంచి వార్తలు సమాజ దృక్పథాన్ని మార్చగలవు సీఐ సంజీవ్
- ◆ సమాజ హితం కోరే విధంగా విలేకరులు పనిచేయాలి ఎస్ఐ నాగరాజు
- ◆ కూసుమంచి "వర్కింగ్ జర్నలిస్ట్" లోగోను ఆవిష్కరణలో సిఐ సంజీవ్, ఎస్ఐ నాగరాజు




**కూసుమంచి మార్చి 27 (జనంసాక్షి) :** విలేకర్లు రాసే మంచి వార్తలు సమాజ దృక్పథాన్ని మార్చగలవని సీఐ సంజీవ్ అన్నారు. గురువారం రోజున కూసుమంచి పోలీస్ ఠాణా లో జరిగిన వర్కింగ్ జర్నలిస్టుల లోగో ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న సర్కిల్ ఇన్స్పెక్టర్ సంజీవ్ లోగో ఆవిష్కరణ అనంతరం ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో జరిగే అనేక లోటుపాట్లను అరికట్టేందుకు వర్కింగ్ జర్నలిస్ట్ పని చేయాలని సమాజానికి పనికొచ్చే వార్తలను ఎప్పటికప్పుడు రాయడం వలన ప్రజలు ముందస్తుగా ఇబ్బందులకు గురి అయ్యే పరిస్థితి ఉండదని ఆయన తెలిపారు.. ఇదే కార్యక్రమంలో పాల్గొన్న ఎస్సై నాగరాజు ప్రస్తుతం వర్కింగ్ లో ఉన్న జర్నలిస్టులకు సంక్షేమ వెన్నుముకగా కూసుమంచి "వర్కింగ్ జర్నలిస్ట్" రాష్ట్రంలోనే మంచి గుర్తింపు పొందాలని ఆయన ఆకాంక్షించారు. సమాజంలో అందరివాడిగా గుర్తింపు ఉన్న వ్యక్తి పెంద్ర అంజయ్య ఆధ్వర్యంలో మీరందరు పనిచేయడం మంచి పరిణామమని కొనియాడారు. ఏకంగా జర్నలిస్టుల కోసం ఒక అసోసియేషన్ ఏర్పాటు కావడం అంటే జర్నలిస్టులకు మంచి రోజులు వచ్చినట్టేనన్నారు. కూసుమంచిలో ప్రారంభమైన అసోసియేషన్ రాష్ట్రస్థాయి, జాతీయస్థాయిలో గుర్తింపు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. ప్రస్తుతం సమాజంలో ఎవరు విలేఖరో, ఎవరు నకిలీ విలేకరో అర్థం కావడం లేదని, తద్వారా ప్రజలందరు ఇబ్బందులు పడుతున్నారని కూసుమంచి ఎస్ఐ నాగరాజు అన్నారు. ఇలాంటి సమయంలో వర్కింగ్ జర్నలిస్ట్ పేరుతో లోగో ఆవిష్కరణ చేసి, ఆ లోగోను మోటార్ సైకిళ్ళకు స్టిక్కరింగ్ చేయడం వల్ల పోలీసులకు, ప్రజలకు మంచి అభిప్రాయం కల్గుతుందని అన్నారు. ఫీల్డ్ పై పనిచేసే వారిని ఈ లోగో గుర్తింపునిస్తుందని అన్నారు. కూసుమంచి వర్కింగ్ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పెంద్ర అంజయ్య మాట్లాడుతూ.. జర్నలిస్టులు మీడియా అంటే తనకు మొదటి నుంచి ఎంతో గౌరవం, అభిమానం, అని తన జీవితంలో అగ్రభాగం జర్నలిస్టులతో కలసి పని చేయడమే ప్రధాన లక్ష్యంగా మారిపోయిందన్నారు. ఇప్పటివరకు ఎక్కడ లేని విధంగా అసోసియేషన్ నేరుగా అందరికీ తెలిసేలా సీఐ సంజీవ్, ఎస్ఐ నాగరాజు ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. ప్రతి జర్నలిస్టు ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే లక్ష్యముతో మీడియాలో పనిచేసే వారందరికీ సంక్షేమం కోసం ప్రత్యేకంగా కలసి పనిచేద్దాం అని ఆయన చెప్పారు. మాజీ ఎంపిటీసీ మాదాసు ఉపేందర్ మాట్లాడుతూ సమాజంలో నాల్గవ మూల స్తంభంగా ఉన్న మీడియాకి మంచి రోజులు రావాలంటే అన్ని వర్గాలు మీడియాను జర్నలిస్టులను గుర్తించాల్సి అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా మండలం లో తిరిగే నకిలీ జర్నలిస్టులను, అనధికార ప్రెస్ వాహనాలను నియంత్రించాలని సిఐ కి వినతి పత్రం జర్నలిస్టులందరూ అందజేశారు. అనంతరం వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ సిఐని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి వడ్డెబోయిన వెంకయ్య, గౌరవ అధ్యక్షుడు సారబుడ్ల గోవింద రెడ్డి, గౌరవ సలహాదారులు పందిరి వెంకట్ రెడ్డి, వేముల జనార్ధన్ రావు, కోశాధికారి గరిణి నాగేశ్వరరావు, కార్యదర్శి జల్లెపల్లి వెంకటేశ్వర్లు, మెడవరపు రాంబ్రహ్మం, సహాయ కార్యదర్శి ఇరుగు శ్రీనివాస్, కొలికపొంగు సతీష్, ప్రచార కార్యదర్శి కొండా శ్రీనివాస్ , పోశం నాగార్జున, సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొమ్ము వెంకటేష్, భూక్యా రాజేష్,సభ్యులు మాతంగి బార్గవ్, రాయబారపు రమేష్, తదితరులు పాల్గొన్నారు.

### ఏప్రిల్ 7వ తేదీన చలో హైదరాబాద్

# ట్రై కార్ రుణాలను రద్దు చేయడం దారుణం



**బోనకల్ , మార్చి 27 (జనంసాక్షి):** 2022 - 23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి గిరిజనులకు ట్రైకార్ ద్వారా మంజూరు చేసిన రుణాలను నేడు రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేయడం పట్ల గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య వీరభద్రం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ట్రైకార్ రుణాలను రద్దు చేయడాన్ని నిరసిస్తూ మండల పరిషత్తు కార్యాలయం ముందు ట్రైకార్ రుణాల లబ్ధిదారులు, గిరిజనులు గురువారం ధర్నా నిర్వహించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఎంపీడీవో రురావత్ రమాదేవికి వారు అందజేశారు. ఈ సందర్భంగా భూక్యా వీరభద్రం మాట్లాడుతూ 2022- 23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మండల పరిధిలోని 14 మంది గిరిజనులకు ట్రై కార్ కార్పొరేషన్ ద్వారా ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున రుణం మంజూరు చేసినట్లు తెలిపారు. ఆ రోజు నుంచి లబ్ధిదారులు రుణం కోసం మండల పరిషత్తు కార్యాలయం చుట్టూ, జిల్లాలోనే ట్రైకార్ కార్యాలయం చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతూనే ఉన్నారన్నారు. ఇటీవల తాము కలిసిన సందర్భంలో ట్రైకార్ అధికారులు రాష్ట్రస్థాయిలో ఎంపికైన 14 మందికి సంబంధించి రుణాల చెక్కులను తయారు చేస్తున్నట్లు తెలిపారన్నారు. కాని ఒక్క సారిగా రాజివ్ యువ వికాసం ప్రకటిస్తూ ట్రైకారి ద్వారా మంజూరైన రుణాలను కూడా రద్దు చేస్తున్నట్టు ప్రకటించడం రాష్ట్ర ప్రభుత్వ నిరంకుశత్వానికి నిదర్శనం అన్నారు. ఎప్పుడో మూడు రెండు సంవత్సరాల క్రితం మంజూరైన రుణాలను ఇవ్వకుండా జాప్యం చేస్తూ ఈ పథకం పేరుతో రద్దు చేయటాన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు స్పష్టం చేశారు. గిరిజనులు ఈ పథకం కింద దరఖాస్తు చేసుకోవాలని మెలకపెట్టడం దారుణం అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా 30 వేల మందికి ట్రైకార్ ద్వారా రుణాల కోసం ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా గిరిజనులను సమీకరించి ఏప్రిల్ 7వ తేదీన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వం గిరిజనుల అభివృద్ధి కోసం కేటాయించిన నిధులను రాజివ్ యువ వికాసం పథకం పేరుతో రద్దు చేయటం గిరిజనులను మోసం చేయడమేనని విమర్శించారు. అమాయక గిరిజనులను పాలకులు మోసం చేస్తూనే ఉన్నారని, ఈ మోసాలు ఎంతో కాలం కొనసాగవని ఆయన స్పష్టం చేశారు. అనంతరం మంజూరైన రుణాలకు సంబంధించి చెక్కులను అందజేయాలని డిమాండ్ చేస్తూ ఎంపీడీవో రమాదేవికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గుగులోతు పంతు, నాయకులు గుగులోతు వేణుగోపాల్, గుగులోత్ నరేష్, అజ్మీర వీరాంజి, బానోతు గోపి, ధరావత్తు నరేష్, బానోతు ఉపేందర్, భాస్కర్, బానోతు దినేష్, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

### గిరిజనులను రాష్ట్ర ప్రభుత్వం మోసం చేస్తుంది

### గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వీరభద్రం

## మారమ్మ యూత్ ఆధ్వర్యంలో

# జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు

**పి.ఏ.పల్లి,మార్చి 27 (జనంసాక్షి) :** ఉగాది మరియు శ్రీరామనవమి సందర్భంగా పి.ఏ.పల్లి మండలం అంగడిపేట స్టేజీ వద్ద జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు మారమ యూత్ సభ్యులు తెలిపారు. ఈనెల 28 నుంచి క్రికెట్ పోటీలు ప్రారంభిస్తామని,ఆసక్తి గల క్రీడాకారులు రాగ్య-9963055603,గోపి-9000582875, సంజీవ్-7993141242 నెంబర్లకు సంప్రదించాలని కోరారు.

## ఆదివాసి నాయకుడు దశదినకర్మలకు పలువురు నాయకులు హాజరు



**ఆళ్లపల్లి మార్చి 27 (జనంసాక్షి)** ఇటీవల కాలంలో గుండెపోటుతో ఆదివాసి నాయకుడు కొమరం నరసింహారావు, మృతి చెందాడు. గురువారం దశదిన కార్యక్రమానికి కాంగ్రెస్ మండల అధ్యక్షులు పాయం రామనరసయ్య, మాజీ ఎంపీపీ పడిగ సమ్మయ్య ,మాజీ ఉపసర్పంచ్ కొమరం ప్రభాకర్,నారయణ హాజరయ్యి. చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు మనో ధైర్యం కల్పించారు.

### జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు

### ముదిరెడ్డి గోపాల్ రెడ్డి మృతి పలువురు సంతాపం



**కూసుమంచి, మార్చి, 27 (జనంసాక్షి) :** ఖమ్మం జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు కూసుమంచి మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు నాయకన్ గూడెం మాజీ సర్పంచ్ ముదిరెడ్డి గోపాల్ రెడ్డి ( 80 ) ఆయన స్వగృహం నాయకన్ గూడెంలో కన్నుమూశారు . గత 50 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి ఎనలేని సేవలు చేసి పలువురు మంది మంత్రులతో సత్సంబంధాలు కలిగి ఆయనకున్న సంబంధాల మేరకు నాయకన్ గూడెం గ్రామానికి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసినారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో ఇంటికి పరిమితమైన ఆయన తీవ్ర అస్వస్థతతో గురువారం సాయంత్రం ఐదు గంటల సమయంలో ఆయన మరణించారు ఆయన మరణం పట్ల జిల్లా మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఆయన తో అనుబంధాన్ని నెమరు వేసుకొని కన్నీటి పర్యంతంతో తమ ప్రగాఢ సంతాపాన్ని వెలిబుచ్చారు.

## గుండెపోటుతో వ్యక్తి మృతి



**టేకులపల్లి, మార్చి 27(జనంసాక్షి):** మోటార్ సైకిల్ పై ఓ వ్యక్తి ప్రయాణం చేస్తూ నీరసంతో మోటార్ సైకిల్ ఆపి జామాయిల్ యార్డు వద్ద మంచినీళ్లు త్రాగి కాసేపు శ్వేద తీర్చుకున్నాడు. కొద్దిసేపటికే గుండెపోటు రావడంతో ఊపిరాడక మృతి చెందిన సంఘటన గురువారం మధ్యాహ్నం టేకులపల్లి మండలం కారుకొండ రామవరం క్రాస్ రోడ్డు సమీపాన ఇల్లందు కొత్తగూడెం ప్రధాన రహదారి లోని జామాయిల్ యార్డు వద్ద జరిగింది. జామాయిల్ యార్డ్ వద్ద విగత జీవిగా ఉన్న వ్యక్తిని సాయంత్రం గుర్తించి టేకులపల్లి పోలీసులకు సమాచారం అందించారు. మృతుని వద్ద సెల్ఫోన్ ఆధారంగా మృతుడు ఎన్టీఆర్ జిల్లా ఉత్సవాయి మండలం కాకరవాయి గ్రామానికి చెందిన బండి రామకృష్ణ(48) గా గుర్తించారు. శవాన్ని కొత్తగూడెం ప్రభుత్వ వైద్యశాలలోని మార్చురీకి తరలించారు. టేకులపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# 23వ డివిజన్‌లో రంజాన్ తోఫా పంపిణీ..

## లౌకికవాదం ప్రమాదంలో పడింది - డాక్టర్ షేక్ రెహానా బేగం, నున్నా నాగేశ్వరరావు

**ఖమ్మం, (జనంసాక్షి):**
దేశంలో %దీజీూ% పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత భారత దేశ విశిష్టతకు నిదర్శనంగా వున్న లౌకికవాదం ప్రమాదంలో పడింది అని %జూవీ% పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, నగర ప్రముఖ డాక్టర్ షేక్ రెహానా బేగం ఆందోళన వ్యక్తం చేశారు . %జూవీ% పార్టీ ఖమ్మం వన్ టౌన్ పరిధిలోని 23వ డివిజన్ లో రంజాన్ సందర్భంగా పెద్ద ఎత్తున తోఫాలు అందజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచంలోనే అన్ని దేశాల టెక్నాలజీ, సైన్స్ సహాయంతో అభివృద్ధి దిశగా ముందుకు వెళ్తుంటే బీజేపీ పాలనాలోని భారత దేశం మాత్రం మతం, కులం పేరుతో దేశాన్ని భ్రష్టు పట్టించే పనిలో బీజేపీ నాయకులు తలమునకలై ఉన్నారు అని ఆరోపించారు. కరోనా సమయంలో పేద ప్రజలను ఆదుకునేందుకు కేరళ ప్రభుత్వం ఉచితంగా అన్ని నిత్యావసర వస్తువులు అందజేశారు అని కానీ మోడీ ప్రభుత్వం బడా కార్పొరేట్ సంస్థలకు రుణమాఫీ చేసే పనిలో వుంది అని ఆరోపించారు. లౌకికవాద భారతదేశాన్ని ఒక మతోన్మాద దేశంగా మార్చడానికి బీజేపీ, %తీం౦%, భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు అని దేశ ప్రజలు వీరి ఆగడాలపై జాగ్రత్తగా వుండాల్సిన అవసరం కనిపిస్తోందని అని తెలిపారు. వేల సంవత్సరాల నుండి భారత దేశంలో అన్ని మతాల వారు భాయ్ భాయ్ గా కలిసి వున్నారని కానీ ఇప్పుడు బీజేపీ అధికారంలోకి వచ్చాన తర్వాత మత ఘర్షణలు బాగా పెరిగాయి అని విమర్శించారు. రాబోయే కాలంలో దేశాన్ని ఐక్యంగా వుంచి లౌకిక ప్రజాస్వామ్యాన్ని ముందుకు తీసుకొనిపోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్, డివిజన్ సెక్రటరీ వై విక్రమ్, జిల్లా కమిటీ సభ్యులు ma జబ్బర్, SK మీరా సాహిబ్, వన్ టౌన్ కార్యదర్శి SKనాగులు మీరా, నాయకులు తంగిరాల శ్రీకాంత్, హరిష్ , బేగం, అజితా, రవి, నాగేశ్వరరావు, సుధాకర్, జగన్ మోహన్ రావు, సత్తార్, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.





# సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేసిన కార్పొరేటర్ విజయనిర్మల

**ఖమ్మం, (జనంసాక్షి):**
రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్కును ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గల 42 వ డివిజన్ లబ్ధిదారులకు ఇంటికి వెళ్లి కార్పొరేటర్ పాకలపాటి విజయనిర్మల శేషగిరి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి ఒక్కరికి అండగా ఉంటుందని ఉన్నారు. అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందిన వారికి తుమ్మల కృషితో మంజూరైన చెక్కులను అందించడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకుడు పాకాలపాటి శేషగిరి, కుమ్మరి నరేష్ తదితరులు పాల్గొన్నారు.



మక్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి మంత్రి పదవి ఖాయం అయిన సందర్భంగా గురువారం సిఎల్పి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించిన టిపిసిసి నల్గొండ పార్లమెంట్ కోర్డినేటర్ ఎంఎ సిరాజ్ ఖాన్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కమాల వెంకటయ్య గౌడ్.

జనంసాక్షి @ కొండమల్లేపల్లి.




పేరు గొప్ప.. ఊరు దిబ్బ అన్నట్లు ఉంది పి.ఏ.పల్లి మండల కేంద్రం పరిస్థితి.మండల కేంద్రంలో వివిధ ప్రభుత్వ కార్యాలయాలతో పాటు, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఖాతాదారులకు తమ సేవలను అందిస్తుంది. కానీ ఇక్కడే అసలు సమస్య వచ్చింది ఖాతాదారులు చిన్న చిన్న బ్యాంకు లావాదేవీల కొరకు నిత్యం బ్యాంక్ కు రావాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఖాతాదారులు 5000 రూపాయలకు,10,000 రూపాయలకు బ్యాంకులోకి వచ్చి గంటల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి ఉంది. ఇప్పటికైనా సంబంధిత శాఖ బ్యాంక్ అధికారులు బ్రాంచ్ రీజినల్ మేనేజర్ దృష్టికి తీసుకువెళ్లి ఒక ఏటీఎం సౌకర్యం కల్పించాలని ఖాతాదారులు డిమాండ్ చేస్తున్నారు.

జనంసాక్షి @ పి.ఏ.పల్లి

# శ్రీ బంగారు మైసమ్మ తల్లి జాతరకు సిద్ధం

**తేదీలు ఖరారు చేసిన ఆలయ కమిటీ**

**మే నెలలో మూడు రోజుల పాటు సాగనున్న అమ్మవారి జాతర**




**మిర్యాలగూడ, మార్చి 27 (జనంసాక్షి)**
మండల పరిధిలోని కల్లేపల్లి గ్రామంలో వేంచేసి యున్న శ్రీ బంగారు మైసమ్మ అమ్మవారి దేవస్థానంలో రెండు సంవత్సరముల కొకసారి నిర్వహించే జాతరను ఈ సంవత్సరం జాతరను నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ తెలియజేశారు. శ్రీ అమ్మవారి జాతర ఉత్సవములను మే 17 నుండి 19 వరకు మూడు రోజులు నిర్వహించుటకు గురువారం నాడు శ్రీ అమ్మవారి ఆలయ మండపం నందు ఆలయ చైర్మన్ ధీరావత్ దస్రు నాయక్ అధ్యక్షతన ఆలయ పూజారులు, అమ్మవారి వంశస్థులు, గ్రామ పెద్దల సమక్షంలో జరిగిన సమావేశం నందు జాతర తేదీలు నిర్ణయించినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి గుజ్జుల కొండారెడ్డి తెలియజేశారు. ఇట్టి సమావేశంలో మాజీ సర్పంచ్ జనార్ధన్ నాయక్,మాజీ ఎంపీటీసీ నెహ్రూ నాయక్,మాజీ సర్పంచ్ లింగా నాయక్,మాజీ దేవాలయ చైర్మన్ లు పాచ్చు నాయక్,భాషా నాయక్,ఆలయ పూజారులు వెంకటేశ్వర్లు నాయక్, లింగా నాయక్,రామ్మోహన్ నాయక్, మాలు నాయక్, సైదా నాయక్, మాన్యా నాయక్, రామారావు నాయక్, మొదలగువారు అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# హితాన్ని బోధించే పండుగ రంజాన్

**ముస్లిం పేద కుటుంబాలకు రంజాన్ తోఫా పంపిణీ**

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):
క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం ఇచ్చే గొప్ప సందేశమని తెలంగాణ పర్యటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్ రెడ్డి అన్నారు.గురువారం జిల్లా కేంద్రంలోని 36వ వార్డులో యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఫారుఖ్ ఆధ్వర్యంలో నిరుపేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోపా పంపిణీ చేసి మాట్లాడారు.కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు పారుఖ్ తన సొంత నిధులతో 36 వార్డులో ఉన్న పేద ముస్లింలకు తోపాను అందించడం సంతోషకరమైన విషయమని అన్నారు.ముస్లింలు అతి పవిత్రంగా భావించే రంజాన్ మాసంలో వారు అనేక దైవకార్యాలు చేస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ వెలుగు వెంకన్న, షఫీ ఉల్లా, కాంగ్రెస్ నాయకులు యాట ఉపేందర్, జ్యోతి కరుణాకర్, తండు శ్రీనివాస్, వల్దాస్ దేవేందర్, అబ్బాస్,మురళి, జావీద్, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్ గోగుల శ్రీను, అబ్బాస్,ఖాదర్, దిశాన్, సమీర్,ఆసిఫ్, మస్తాన్ రెహమత్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యుద్ఘాతంతో దుక్కిటెద్దు మృతి

**కారేపల్లి , మార్చి27(జనంసాక్షి) :**
మేతకు వెళ్ళిన దుక్కిటెద్దు విద్యుత్ఘాతంతో మృతి చెందిన ఘటన కారేపల్లి మండలం సూర్యతండాలో చోటు చేసుకుంది. చంద్రాళ్లగూడెంకు చెందిన అజ్మీర రామ్య కి చెందిన దుక్కిటెద్దు బానోత్ రెడ్డి పత్తి చేనుకు వెళ్ళింది.ఆ చేనులో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద మేత మేస్తుండగా విద్యుత్ తీగలు తాకి అక్కడి అక్కడే మృతి చెందింది. మృతి చెందిన ఎద్దును పంచాయతీ కార్యదర్శి భార్గవి పరిశీలించారు. రూ.60 వేల విలువైన దుక్కిటెద్దు మృతి చెందటంతో రైతు దిగాలు పడ్డాడు. రైతును ఆదుకోవాలని తోటి రైతులు ప్రభుత్వాన్ని కోరారు.



# వాటర్ షెడ్ యాత్ర కార్యక్రమం

**ఆళ్లపల్లి మార్చి 27 (జనంసాక్షి)**
వాటర్ షెడ్ కార్యక్రమంలో భాగంగా నేడు బోడాయికుంట, నడిమిగూడెం గ్రామపంచాయతీలో నిర్వహించబడును అని ఎంపీడీవో శ్రీనివాసరావు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లా ఉన్నత అధికారులు వచ్చే అవకాశం ఉందని తెలిపారు.

# సంస్థాగత బలోపేతమే లక్ష్యం..

## -ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటాలు

## -సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్



ఖమ్మం రూరల్, మార్చి 27:( జనం సాక్షి ) పార్టీ సంస్థాగత బలోపేతమే లక్ష్యంగా పార్టీ కార్యకర్తలు కార్యాచరణ రూపొందించుకుని ముందుకు సాగాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ పిలుపునిచ్చారు. గురువారం ఖమ్మం రూరల్ మండలం పెద్దతండ, నాయుడుపేట, జలగంనగర్ సిపిఐ శాఖ మహాసభలు బానోత్ దేవా, రావుల శ్రీను, రావూరి రామచంద్రయ్య అధ్యక్ష వర్గంగా జరిగాయి. మహాసభకు ముందు పార్టీ పతాకాన్ని సీనియర్ నాయకులు బానోత్ చందానాయక్ ఆవిష్కరించారు. సభలో దండి -సురేష్ మాట్లాడుతూ ఇది మహాసభల సంవత్సరమని గ్రామశాఖ నుంచి జాతీయ స్థాయి వరకు మహాసభలు నిర్వహించుకుని -నూతన నాయకత్వాన్ని ఎన్నుకోవడంతో పాటు పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కార్యక్రమాలు చేపట్టడం -జరుగుతుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను విస్మరించి పాలన సాగిస్తున్నాయని ఆరోపించారు. ప్రజలకు ఇచ్చిన ఏ హామీని నిలబెట్టుకునే స్థితిలో లేవని సురేష్ తెలిపారు. దేశంలో సంపద పోగుపడుతుందని ఆర్థిక అంతరాలు పెరిగిపోతున్నాయని -ఈ స్థితికి కారణం కేంద్రంలో మోడీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వ విధానాలే కారణమన్నారు. కార్పొరేట్, సంపన్న వర్గాల అనుకూల విధానాలు అవలంభిస్తున్నారని దీనితో పేద, మధ్యతరగతి ప్రజలు బతకలేని స్థితి ఏర్పడుతుందన్నారు. ఎవరైనా ప్రశ్నిస్తే ఐటి, ఈడి దాడులతో పాటు కేసులు పెట్టి వేధిస్తున్నారని సురేష్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఎన్నికల్లో ప్రకటించినవిధంగా ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో తీవ్ర జాప్యం చేస్తుందన్నారు. సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ -మహ్మద్ మౌలానా మాట్లాడుతూ నేటి యువతను మతం మత్తులో ఉంచాలని బిజెపి ప్రయత్నిస్తుందని మెజార్టీ, మైనార్టీ ప్రాతిపదికన మతం అడ్డుగా బిజెపి తన కుటిల యత్నాలను సాగిస్తుందన్నారు. వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేసిన బిజెపి కార్పొరేట్ శక్తులకు మాత్రం కోట్ల రూపాయల రాయితీలను ప్రకటిస్తుందని ఆయన ఆరోపించారు. రుణమాఫీ, రైతు భరోసా ం విషయంలో రాష్ట్ర ప్రభుత్వ విధానం సరైంది కాదని ఎన్నికలకు ముందు చెప్పినట్లుగా రెండు లక్షల పైబడిన రైతులకు కూడా -రుణమాఫీ చేయాలని మౌలానా డిమాండ్ చేశారు. వ్యవసాయ రంగాన్ని పరిరక్షించకపోతే తగిన ఫలితం అనుభవించక తప్పదని =ఆయన హెచ్చరించారు. ఈ సభలో గిరిజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు అజ్మీర రామ్మూర్తి, మండల కార్యదర్శి పుచ్చకాయల "సుధాకర్, సిపిఐ మండల నాయకులు పాల్తియా శ్రీను, వివి సురేందర్, దండి రంగారావు, గడ్డా నాయక్, బద్యా నాయక్ -తదితరులు పాల్గొన్నారు. ఈ మహాసభల్లో పెద్దతండ శాఖ కార్యదర్శిగా బానోత్ దేవా, సహాయ కార్యదర్శులుగా గుగులోత్ కిరణ్, మూడు శ్రీను, భూక్యా రవి, నాయుడుపేట కార్యదర్శిగా రావుల శ్రీను, సహాయ కార్యదర్శిగా మలిశెట్టి శ్రీనివాస్, రాజు లు -ఎన్నికయ్యారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభానికి సిద్ధంగా ఉండాలి

### తాహ సిల్దార్ పులి సాంబశివుడు

**కల్లూరు మార్చి 27 (జనంసాక్షి)**

రబీ సీజన్లో పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు ఏప్రిల్ ఒకటో తేదీ నుండి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని తహసిల్దార్ పులి సాంబశివుడు కోరారు. గురువారం తాసిల్దార్ కార్యాలయంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై సన్నాహక సమావేశం జరిగింది. తాసిల్దార్ పులి సాంబశివుడు వ్యవసాయ అధికారి మాదా బత్తుల రూప, ఇందిరా క్రాంతి పథకం ఏపీఎం రాంబాబు మాట్లాడుతూ దాన్యం కొనుగోలు చేయడానికి కావలసిన గన్ని సంచులు ట్రాన్స్ పోర్ట్ కావాల్సిన లారీలు ఒక కొనుగోలు సెంటర్ కి ఎంత అవసరం అవుతుందో ప్రతి కొనుగోలు కేంద్రాల నుండి ప్రతిపాదన పంపాలన్నారు. ఎండాకాలం కావడం వల్ల మంచినీటి సౌకర్యం ,టెంటు ఏర్పాటుతోపాటు ధాన్యం కాటా వేసే కాంటాలు, ఏమైనా మరమ్మత్తులు ఉంటే ఇప్పుడే చేయించుకోవాలని సూచించారు. కొనుగోలు ప్రారంభించిన తర్వాత ఎలాంటి ఆటంకం లేకుండా నిరాటంకంగా కొనుగోలు చేయాలని ఆదేశించారు.. మండలంలో ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి కొరత లేకుండా ముందస్తుగానే అన్ని సమకూర్చుకోవాలని అవసరమైన సామాగ్రి కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు ముందే ఇవ్వాలని అన్నారు. కేంద్రానికి విద్యుత్ సౌకర్యం ఫ్యాన్లు తదితర సామాగ్రి ఏర్పాటు చేసుకొని సిద్ధంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కొనుగోలు కేంద్రాల ఇన్చార్జీలు సూపర్వైజర్లు మహిళా సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రజెండా వెలుగులోనే పేదలకు న్యాయం

**చివరి శ్వాస వరకు కమ్యునిస్ట్ గా జీవించిన సంగయ్య**

**సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ రాష్ట నాయకులు గుర్రం అచ్చయ్య..**



**ఖమ్మం రూరల్,మార్చి 27(జనంసాక్షి):** ఎర్ర జెండా నిర్వహించే పోరాటాల ద్వారానే పేదలకు న్యాయం జరుగుతుందని ,ప్రజా సమస్యల సాధనకు పోరాటాలే ఏకైక మార్గమని సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ రాష్ట్ర నాయకులు గుర్రం అచ్చయ్య పిలుపునిచ్చారు. గురువారం మండల పరిధిలోని ఎం.వెంకటాయపాలెం లో సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ గ్రామ కార్యదర్శి బాలిన యాదగిరి అధ్యక్షతన జరిగిన దరిపల్లి సంగయ్య సంతాపసభలో గుర్రం అచ్చయ్య మాట్లాడారు. 40 ఏండ్ల క్రితం ఈ గ్రామం లో ఎర్ర జెండా పట్టుకునే పరిస్థితి లేదని, పెత్తందార్లకు వ్యతిరేకంగా సంగయ్య లాంటి కార్యకర్తల కృషి తో ఎర్రజెండాను ఎగురవేశామన్నారు. సంగయ్య చిన్న తనం నుండే విప్లవ రాజకీయాలలో కీలక పాత్ర పోషించారని అన్నారు.అనేక ఉద్యమాలలో చురుకుగా పాల్గొని ముందు వరుసలో ఉన్నాడని,అనేక ఆటుపోట్లు వచ్చినా పార్టీని వీడలేద న్నారు తాను నమ్ముకున్న సిద్ధాంత వెలుగులో సంగయ్య తన జీవితాన్ని కొనసాగించాడని అన్నారు.రైతు కూలీల పోరాటా లలో, జీతగాళ్ల సమస్యలపై జరిగిన ఆందోళనలో అనేక నిర్బంధాలను కూడా లెక్క చేయకుండా పార్టీలో పనిచేశాడని, ఆయన జీవితాన్ని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని అన్నా రు. మాస్‌లైన్ ఖమ్మం డివిజన్ కార్యదర్శి బందెల వెంకయ్య, మలీదు నాగేశ్వరరావులు మాట్లాడుతూ దరిపల్లి సంగయ్య కు అక్షరం రాకున్నా పార్టీ అంటే ప్రా ణంగా భావించాడని అన్నా రు.అంతకు ముందు సంగయ్య చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సంతాప సభలో మాస్‌లైన్ డివిజన్ నాయకులు కుర్రా వెంకన్న, రెంటాల యాదగిరి, గ్రామ నాయకులు దొండేటి సత్యం,యలమద్ది వెంకయ్య,కొలిచలం నాగార్జున,దేవరకొండ ఉపేందర్,లక్ష్మయ్య,యామన సత్యం,రా రాందాసు,కందుల స్వామి తదితరులు పాల్గొన్నారు.



## మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు

### తాహసిల్దార్ పున్నం చందర్

**బోనకల్ ,మార్చి 27 (జనంసాక్షి):**

బోనకల్ తహసిల్దార్ ఆఫీస్ నందు గురువారం ముస్లిం మత పెద్దలతో బోనకల్ తహసిల్దార్ పున్నం చందర్ సమావేశాన్ని ఏర్పాటు చేసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున ఇస్తున్న ఇఫ్తార్ విందు విధి విధానాలను వివరించడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున రేపు సాయంత్రం 6 గంటల నుండి 8 గంటల వరకు మండల కేంద్రంలోని రైతు వేదికలో ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ సమావేశంలో తాసిల్దార్ ముస్లిం మత పెద్దలకు రాష్ట్ర ప్రభుత్వం మన మండలానికి కేటాయించిన 50 వేల రూపాయల నగదును అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇవ్వడం చాలా సంతోషదాయకమని ,ఈ కార్యక్రమాన్ని సోదర భావంతో జరుపుకోవాలని ,ఇఫ్తార్ పార్టీ మతసామర్ధ్యానికి ప్రతీక అని కొనియాడారు. ఈ సందర్భంగా ముస్లిం ఐక్య సంఘం మండల అధ్యక్షులు షేక్ మహబూబ్ పాషా మాట్లాడుతూ ముస్లింలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం చాలా సంతోషదాయకమని , దీనికి నిధులు కేటాయించిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క హాజరుకావాలని సంఘం పక్షాన , వారి వ్యక్తిగత సహాయకులు ద్వారా ఆహ్వానించారు. ఈ కార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామాల ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున హాజరుకావాలని అదేవిధంగా మండల స్థాయి అన్ని శాఖల అధికారులు ,అన్ని పార్టీల మండల ప్రతినిధులు , ప్రజా ప్రతినిధులు, ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముస్లిం ఐక్య సంఘం సభ్యులు చాంద్ పాషా, జానీ మియా ,దస్తగిరి, మదర్సాహెబ్ ,బాబు, గఫూర్ ,మౌలాలి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బాలు నాయకు మంత్రి పదవి కేటాయించాలి

### నజీర్ మౌలానా

రెండుసార్లు జడ్పిటిసిగా, జిల్లా పరిషత్ చైర్మన్ గా, రెండుసార్లు శాసనసభ్యులుగా తన సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ కి గిరిజన కోటాలో క్యాబినెట్ హోదా కల్పించి మంత్రి పదవిని కేటాయించి గిరిజన లంబాడ సామాజిక వర్గానికి న్యాయం చేయాలని తెలిపారు గతంలో నుండి ఇప్పటి వరకు ఎన్నో ప్రభుత్వాలు మారినా కానీ దేవరకొండలో ఎమ్మెల్యేగా గెలిచిన వారికి ఎవరికి కూడా ఇంతవరకు మంత్రి పదవి కేటాయించలేదని ఈసారి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్యాబినెట్ లో బాలు నాయక్ కు మంత్రి పదవి కేటాయించాలని అయన డిమాండ్ చేశారు. నల్లగొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గంలో అత్యధికంగా లంబాడ గిరిజన జనాభా ఎక్కువగా కలిగి ఉన్నందున ఎన్నో ఏళ్లుగా దేవరకొండ ఎస్టి నియోజకవర్గంగా కొనసాగుతుంది. ఎస్టీ నియోజక వర్గంలో ఎమ్మెల్యేగా గెలిచిన బాలు నాయక్ మంత్రి పదవి ఇచ్చి న్యాయం చేయాలన్నారు. ఎమ్మెల్యే బాలు నాయక్ కు మంత్రి పదవి వరిస్తే ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి అవ్వడంతో పాటు దేవరకొండ నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

### పాల్వాయి మేకల రమణమ్మ ని పరామర్శించి ఆర్థిక సహాయం చేసిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండన్న



**గుర్రంపోడు: మార్చి 27 (జనంసాక్షి) :** గుర్రంపోడు మండలం, పాల్వాయి గ్రామ వాస్తవ్యులు అయినటువంటి మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు మేకల వెంకన్న గారి అమ్మగారు మేకల రమణమ్మ గారిని పరామర్శించి ఆర్థిక సహాయం చేసిన బుసిరెడ్డి పాండన్న. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకటాపురం అచ్చాలు,ఉప సర్పంచ్ గిరి రమేష్ బీఆర్ఎస్ నాయకులు,మాలె పర్వతరెడ్డి,జోగు వెంకన్న, యాదవ్ సంఘం అధ్యక్షుడు నడ్డి యాదగిరి యాదవ్,గిరిశివ,గోగు రమేష్,గిరి శ్రీకాంత్,కట్టెబోయిన యాదయ్య, బయ్య వెంకటయ్య, బుడిగ యాదయ్య,విష్ణు, పులకరం అంజయ్య,కున్ రెడ్డి సంతోష్ రెడ్డి మరియు పాల్వాయి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ పర్వదినాలలో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలి

## వందనం, చింతకాని లో ముస్లిం సహోదరులకు ఇఫ్తార్ వేడుకలు

## మైనారిటీ సెల్ అధ్యక్షుడు పాషా ఆధ్వర్యంలో విందు





**చింతకాని, మార్చి 27(జనంసాక్షి)**
చింతకాని మండల కేంద్రంలోని బుధవారం రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కిలారి మనోహ ర్ బాబు, ఆధ్వర్యంలో చింతకాని గ్రామంలో ఉన్న ముస్లిం సహోదరులకు మరియు వందనం గ్రామంలో మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు షేక్ పాషా ఆధ్వర్యంలో చింతకాని మండలం వ్యాప్తంగా ఉన్న ముస్లిం సహోదరి సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథులు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతకాని తహసిల్దార్ కూరపాటి అనంతరాజు మరియు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరై మాట్లాడుతూ. పవిత్రమైన రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు చేసే కఠిన ఉపవాస దీక్షలు ఫలించాలని ఆ అల్లా ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలన్నారు.

దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ముస్లిం సహోదరులకు అండగా ఉంటుందని తెలిపారు. ప్రజలను సంతోషాలతో ముందుకు తీసుకువెళ్తున్నారని అన్నారు. ఇఫ్తార్ విందులతో పాటు ముస్లిం సోదరులు ప్రశాంత వాతావరణంలో రంజాన్ పండుగను జరుపుకోవాలని కోరుతూ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు %ు% ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మదుపల్లి భాస్కర్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కన్నెబోయిన గోపి, మధిర ఆత్మ కమిటీ డైరెక్టరలు కొప్పుల గోవిందరావు, సట్టు వెంకటేశ్వర్లు,మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కూరపాటి కిషోర్, మండల కాంగ్రెస్ నాయకులు ,ఓర్స్ వీరభద్రం మైనార్టీ నాయకులు షేక్ అబ్దుల్ సాహెబ్ అబ్దుల్ మజీద్ అబ్దుల్ నబి ,మండల యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఫిల్మ్‌సిటీ అక్రమించిన భూమిని పేదలు అప్పగించాలి

## సీపీఐ(ఎం) నేతలపై అక్రమ కేసులు ఎత్తివేయాలి - సీపీఐ(ఎం)

**కారేపల్లి , మార్చి27(జనంసాక్షి) :**
రామోజీ ఫిల్మ్ సిటీ ఆక్రమణలో ఉన్న పేదలకు చెందిన భూములను వారికే అప్పగించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే.నరేంద్ర అన్నారు. గురువారం కారేపల్లిలో జరిగిన మండల కమిటీ సమావేశంలో వారు మాట్లాడుతూ ఫిల్మ్‌సిటిని అనుకోని పేదలకు ఇచ్చిన భూములను ఫిల్మ్ సిటి యాజమాన్యం పలుకుబడితో అక్రమించిందన్నారు. ఇంటి పట్టా ఉన్న పేజలకు ఇండ్ల నిర్మాణాన్ని ఫిల్మ్‌సిటి యాజమాన్యం పోలీసులతో అడ్డుకుంటుందన్నారు. ఫిల్మ్‌సిటి వైఖరిని నిరసిస్తూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పేదలు చేపట్టిన పోరాటానికి మద్దతుగా వెళ్ళిన సీపీఐ(ఎం) రాష్ట్రకార్యదర్శి జాన్‌వెస్లీని అరెస్టు చేయటం నాయకులపై పోలీసులు దురుసుగా ప్రవర్తించటం దుర్మార్గమన్నారు. అరెస్టు చేసిన వారిని బేషరతుగా విడుదల చేయాలని, అక్రమ కేసులు ఎత్తివేయాలన్నారు. లబ్ధిదారులైన పేదలకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని, భూ ఆక్రమణకు పాల్పడిన ఫిలిం సిటీ యాజమాన్యం పై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. పేదలకు న్యాయం చేయకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన ఉధఅతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైరా డివిజన్ కమిటీ సభ్యులు వజ్జా రామారావు, కొండబోయిన ఉమావతి, బానోత్ బన్సీలాల్, మండల కమిటీ సభ్యులు రేగళ్ల మంగయ్య, తలారి దేవప్రకాష్, దాసరి మల్లయ్య, యనమనగండ్ల రవి, కేసగాని ఉపేందర్, ఎండి ఇస్మాయిల్, గుర్రం వెంకటేశ్వర్లు, సూరబాక ధనమ్మ తదితరులు ఉన్నారు.

# తుంగతుర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా అన్నెపర్తి జ్ఞానసుందర్

**తుంగతుర్తి మార్చి 27 (జనం సాక్షి)**



తుంగతుర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా అనపర్తి జ్ఞాన సుందర్ ఎన్నికయ్యారు. ఈ మేరకు గురువారం మండల కేంద్రంలోని జూనియర్ సివిల్ కోర్టు ఆవరణలోని బార్ అసోసియేషన్ కార్యాలయంలో అధ్యక్ష పదవి కోసం ఎన్నికలు నిర్వహించారు.ఎన్నికల అధికారి వంగాల నాగరాజు ఆధ్వర్యంలో గురువారం బార్ అసోసియేషన్ ఎన్నికలు నిర్వహించారు. ఈ మేరకు అధ్యక్షులుగా అన్నెపర్తి జ్ఞానసుందర్, ఉపాధ్యక్షులుగా కారింగుల వెంకటేశ్వర్లు, జనరల్ సెక్రెటరీగా ఎండి.పర్వీన్, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీగా రాజారాం, ఈసీ మెంబర్ గా బానోతు ప్రతాప్, కోశాధికారిగా బానోతు సతీష్ లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా ఎన్నికైన అన్నెపర్తి జ్ఞానసుందర్ మాట్లాడుతూ న్యాయవాదుల సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని అన్నారు. కోర్టు భవన నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానని, న్యాయవాదులకు ఇంటి స్థలాలతో పాటు సబ్ కోర్టు నిర్మాణం కోసం పోరాడతానని, అదేవిధంగా గ్రామాల్లో న్యాయ చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు కార్యక్రమాలు చేపడతామని, అన్నారు. ఈ ప్రాంతంలో కోర్టు నిర్మాణం స్థలం కోసం ఎంతో పోరాటం చేశానని, ఆ పోరాటంతో దాదాపు 3 ఎకరాల వరకు ప్రభుత్వ భూమి కేటాయించడం జరిగిందని, ఆ స్థలంలోనే పక్కా ప్రభుత్వ భవన నిర్మాణంతో పాటు కక్షిదారులకు ఎవరికి కూడా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని వసతులతో భవన నిర్మాణానికి కృషి చేస్తానన్నారు. ఎన్నికల్లో తన గెలుపు కోసం కృషి చేసిన న్యాయవాదులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు ఆయనను న్యాయవాదులు ఘనంగా సన్మానించారు.

# నేడు కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలి

## పేదలందరికీ సంక్షేమ పథకాలు వర్తింపచేయాలి

## ఆస్తిపన్ను వడ్డీ మాఫీ గడువు,ఎల్ ఆర్ ఎస్ మరో నెలరోజులు పొడగించాలి..

## బెట్టింగ్ యాప్ లను నిషేదించాలి

## విలేకరుల సమావేశంలో సీపీఎం నాయకులు

**మిర్యాలగూడ, మార్చి 27(జనంసాక్షి)**



ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీలను తక్షణమే అమలు చేసి, సంక్షేమ పథకాలు వర్తింపచేయాలని సీపీఎం పట్టణ కార్యదర్శులు డా.మల్లు గౌతమ్ రెడ్డి, భవాండ్ల పాండు లు డిమాండ్ చేశారు. గురువారం స్థానిక సీపీఎం కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పేదలందరిని ఆదుకుంటామని సంక్షేమ పథకాలు ఇస్తామని చెప్పి 15 నెలలు గడిచినా ఇప్పటి వరకు పథకాలు అమలు చేయలేదని దీని వలన పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. సీపీఎం ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకున్నామని చెప్పారు. సిపిఎం పోరుబాటలో అనేక సమస్యలు వెలుగులోకి వచ్చాయని వాటి పరిష్కారం కోసం ఈ నెల 28న శుక్రవారం నల్గొండ లోని కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ధర్నాకు పేద ప్రజలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు.నిబంధనలను సడలించి నెల రోజుల గడువును పెంచాలని కోరారు. యువకులు, వృద్ధులు సోషల్ మీడియాలో గేమ్ యాప్ లకు బానిసలు అవుతున్నారని, బెట్టింగ్ గేమ్ యాప్లు ఆడుతూ ఆర్థికంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.గేమ్ యాప్ లను నిషేధించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు ఆయూబ్,నాయకులు లక్ష్మీ నారాయణ,వాడపల్లి రమేష్, బాషా తదితరులు పాల్గొన్నారు.



# రైతులు పంటల నమోదు చేసుకోవాలి

## సొసైటీ గోడౌన్ తనిఖీ చేసిన జేడీఏ

**కారేపల్లి , మార్చి27(జనంసాక్షి) :**
రైతులు తమ పంటల నమోదును తప్పని సరిగా చేయించుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి పుల్లయ్య రైతులకు సూచించారు. గురువారం కారేపల్లి సోసైటీ ఎరువుల గోడౌన్‌ను జేడీఏ తనిఖీ చేశారు. యూరియా, డీఏపీ నిల్వలను పీవోఎస్ (పాయింట్ ఆఫ్ సేల్స్) మిషన్ ఫిజికల్ స్టాక్‌ను పరిశీలించి సంతృప్తిని వ్యక్త చేశారు. ఈ సందర్భంగా జేడీఏ మాట్లాడుతూ పంటల నమోదు రైతులకు ఎంతో లాభదాయకమన్నారు. తమ పంటలను ప్రభుత్వ రంగ సంస్థలకు అమ్మకానికి ఎంతో ఆన్‌లైన్ నమోదు అవసరమన్నారు. పంటల విస్తరణ అనుసరించి ప్రభుత్వం వ్యవసాయ ప్రణాళిక తయారు చేస్తుందన్నారు. కారేపల్లి సోసైటీ విస్తరణ పరిధి ఎక్కువ ఉందని, రైతులకు ఎరువులు, విత్తనాలు అందించటానికి మరో రెండు విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఎరువులను రైతులకు అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకోవాలని సోసైటీ కార్యదర్శికి సూచించారు. జేడీఏ వెంట ఏవో బీ.అశోక్‌కుమార్, ఏఈవో బీ.నరేష్, కార్యదర్శి బొల్లు హనుమంతరావు, గోడౌన్ ఇంచార్జీ ముండ్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఆపదొస్తే అండగా నిలిచేది కమ్యూనిస్టులే

- ◆ సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి అబ్బాస్
- ◆ నీర్నెములలో సిపిఎం ప్రజా చైతన్య యాత్ర బహిరంగ సభ





**రామన్నపేట, మార్చి 27 (జనంసాక్షి):** నిరంతరం పేద ప్రజల పక్షాన పోరాడుతూ ప్రజలకు ఆపద వస్తే అండగా నిలిచేది కమ్యూనిస్టులేనని సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి అబ్బాస్ అన్నారు. సిపిఎం ప్రజా చైతన్య పాదయాత్రలో భాగంగా రామన్నపేట మండలంలోని నీర్నెముల గ్రామంలో బుదవారం రాత్రి జరిగిన బహిరంగ సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ అధికారంలోకి రావడం కోసం ప్రజల ఓట్ల కోసం తప్ప ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఏ ఒక్క పార్టీ కృషి చేయడం లేదని ప్రజా సమస్యల పరిష్కారానికై నిరంతరం ప్రజలతో మమేకమై ఆపద వస్తే వారికి అండగా నిలిచేది ఎర్రజెండా నేనని అన్నారు.పాలకవర్గాలు ప్రజలను కేవలం ఓటర్లుగానే చూస్తున్నారని విమర్శించారు. చట్టసభల్లో ప్రజా సమస్యల గురించి ప్రస్తావించే నాయకులు లేరని ఏ గ్రామానికి వెళ్లిన సమస్యలు కోకొల్లలుగా ఉన్నాయని, అనేక ఆశలతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకుంటే ప్రభుత్వం మాత్రం ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా కాలయాపన చేస్తూ ప్రజల్ని మభ్యపెడుతున్నారని అన్నారు. పోరాడే వారికే గ్రామాలలో పట్టం కట్టే విధంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజా పోరాటాలు నిర్వహించే కమ్యూనిస్టులకు అవకాశాలు ఇవ్వాలని ప్రజల్ని కోరారు.పల్లె పల్లె తిరిగి ప్రజా సమస్యల్ని అధ్యయనం చేసే మండల నాయకత్వానికి అభినందనలు తెలిపారు.

### ప్రజా సమస్యలను విస్మరించిన రాష్ట్ర ప్రభుత్వం :పైళ్ళ ఆశయ్య

ఎన్నికల్లో అనేక హామీలు ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను విస్మరించి పాలన చేస్తున్నదని సిపిఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు పైళ్ళ ఆశయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరు గ్యారెంటీ ల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ఒక్క హామీని పూర్తిస్థాయిలో అమలు చేయలేదని రైతు రుణమాఫీ,రైతు బీమా, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, గృహాలకు ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డులు పంపిణీ చేయలేదని మహాలక్ష్మి పేరిట 2500 ప్రతి మహిళకు ఇస్తామని చెప్పి వాటి కోసం బడ్జెట్లో నిధులు కేటాయించకపోవడం కేవలం ఎన్నికల్లో గెలవడం కోసం హామీలుగానే ఇచ్చారని విమర్శించారు. పాదయాత్ర బృందం గ్రామంలో పర్యటించి పలు సమస్యలను పరిశీలించడం జరిగింది. గ్రామ ప్రజలందరికీ మంచినీటిని అందించే ట్యాంకులు మెట్లు లేక గత రెండు సంవత్సరాల నుండి శుభ్రతకు కు నోచుకోలేదని ట్యాంకుల పైన మూతలు లేకపోవడంతో కోతులు అందులోనే స్థానాలు చేస్తూ కలుషితం చేస్తున్నాయని, అట్టి నీటినే గ్రామ ప్రజలందరూ స్నానాలకు, భోజనం వండుకోవడానికి వాడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే లక్ష్మాపురం నుండి కొత్తగూడెం వరకు బీటీ రోడ్డు ఏర్పాటు చేయాలని, ఆసిఫ్ నహర్ 100 సంవత్సరాలకు పైబడిన ఆలాద్రి బ్రిడ్జి నూతన బ్రిడ్జి ఏర్పాటు చేయాలని,
తలుపుల వద్ద నూతన బ్రిడ్జి వంతెన నిర్మించాలని పాదయాత్ర బృందం డిమాండ్ చేశారు.
నీర్నెముల శాఖ కార్యదర్శి నాగటి అంజయ్య అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో పాదయాత్ర బృందం రథసారధి జల్లెల పెంటయ్య, బొడ్డుపల్లి వెంకటేశం, బోయిని ఆనంద్, కందుల హనుమంతు గొరిగె సోములు, గన్నెబోయిన విజయభాస్కర్, వేముల సైదులు మేడి గణేష్, చానకొండ రాము, బొడిగ రజిత, కొమ్ము అంజమ్మ, మాజీ వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్ సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వనం ఉపేందర్, బల్గూరి అంజయ్య మండల కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరు నగేష్ సిపిఎం గ్రామ శాఖ నాయకత్వం బండ జగన్మోహన్ రెడ్డి,బోయిని మల్లేశం, నాగటి లక్ష్మణ్, నాగటి మహేష్, బల్లెం సత్తయ్య,ఆవుల మల్లేష్ ఏశబోయిన రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

## యూనివర్సిటీ టాపర్ కు పది వేల చెక్ అందజేసిన మహర్షి డిగ్రీ కాలేజ్ మేనేజ్మెంట్

**ఎంజీయూ మూడో సెమిస్టర్ ఫలితాల్లో 10కి 10 జిపిఎ సాధించిన యాకమ్మ**

**విద్యార్థుల ప్రతిభకు మరింత ప్రోత్సాహం అందిస్తాం-మహర్షి డిగ్రీ కళాశాల మేనేజ్మెంట్**



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** ఉత్తమ ప్రతిభను కనబరిచే విద్యార్థులను మరింతగా ప్రోత్సహిస్తామని మహర్షి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పల్లె నగేష్, కరస్పాండెంట్ నారాయణ ప్రవీణ్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ రమాదేవి తెలిపారు.గురువారం జిల్లా కేంద్రంలోని 60 ఫీట్ రోడ్డులో గల మహర్షి డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఇటీవల వెలువడిన మహాత్మా గాంధీ యూనివర్సిటీ మూడవ సెమిస్టర్ ఫలితాల్లో 10కి 10 జిపిఏ సాధించి యూనివర్సిటీ టాపర్ గా నిలిచిన కళాశాల విద్యార్థిని యాకమ్మకు రూ.10వేల చెక్కును అందించి ఘనంగా సన్మానించారు.అనంతరం వారు మాట్లాడుతూ ఏ సెమిస్టర్ లో నైనా 10కి 10 జీపీఏ సాధించిన విద్యార్థులకు గోల్డ్ మెడల్, రూ.10వేలు అందజేస్తామని ప్రకటించినట్లు తెలిపారు.గతంలో తాము ప్రకటించిన విధంగానే 10కి 10 జీపీఏ సాధించిన యాకమ్మకు పదివేల రూపాయల చెక్కును అందజేసినట్లు తెలిపారు. చదువులో ప్రతిభను కనబరిచే విద్యార్థులకు తాము అండగా ఉంటూ మరింతగా ప్రోత్సహిస్తామని తెలిపారు. యూనివర్సిటీ స్థాయిలో తమ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ముత్తయ్య కుటుంబానికి అండగా జాంబవ మహాసేన



**రామన్నపేట, మార్చి 27 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని నీర్నెముల గ్రామానికి చెందిన చిప్పలపల్లి ముత్తయ్య ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందారు. ముత్తయ్య కుటుంబానికి జాంబవ మహాసేన అండగా నిలబడి 12200 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా జాంబవ మహాసేన నాయకులు మాట్లాడుతూ జాంబవ మహాసేన ఎల్లవేళలా నిరుపేదలకు అండగా ఉండి బాసటగా నిలుస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో నోముల యాదగిరి, చిప్పలపల్లి రవీందర్, నోముల సుదర్శన్, ముత్యాల శివ, నోముల విష్ణు, నోముల నరసింహ, నోముల మురళి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జయ బ్లాసమ్స్ కిండర్ గార్టెన్ కన్వకేషన్ సెలబ్రేషన్స్




**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):** జయ స్కూల్ నందు చిన్నారులకు మన సంస్కృతి సంప్రదాయాలు నేర్పించడం వలన విద్యార్థులు చక్కని సంస్కారవంతులుగా తీర్చిదిద్ద బడుతున్నారని జయ స్కూల్ కరస్పాండెంట్ జయ వేణుగోపాల్ అన్నారు.బుధవారం రాత్రి శ్రీరామ్ నగర్ నందు జయ బ్లాసమ్స్ కిండర్ గార్టెన్ కన్వకేషన్ సెలబ్రేషన్స్ ను ఘనంగా నిర్వహించారు.జయ స్కూల్ నందు విద్యార్థిలోని మేధాశక్తిని పెంచడానికి వారికి ఆటపాటలతో విద్యను అందిస్తున్నామని డైరెక్టర్లు బింగి జ్యోతి, జెల్లా పద్మ అన్నారు.చిన్నారులకు ఇచ్చే వివిధ ప్రోగ్రామ్ లను తల్లిదండ్రులు కూడ భాగస్వామ్యులైతే చిన్నారులు మరింత తెలివిగా ఉంటారని అన్నారు.తల్లిదండ్రులు శ్రద్ద తీసుకునే విద్యార్థులు చదువులో ముందంజలో ఉంటారని అన్నారు.జయ స్కూల్ నందు ఉపాధ్యాయులు చిన్నారుల పట్ల ప్రత్యేక శ్రద్ద వహించి తల్లిదండ్రులను మించిన శ్రద్ద వహిస్తున్నారని అన్నారు.మారుతున్న కాలంతో పాటుగా ఆధునిక సాంకేతికను చిన్నారులకు తమ స్కూల్ నందు అందుబాటులో ఉంచామని అన్నారు.తల్లిదండ్రులు తమ పిల్లలకు ఇంటి వద్ద ఆటలు, పాటలతో వారితో గడిపితే పిల్లలు మరింతగా హుషారుగా ఉంటారని పేర్కొన్నారు.కథల పుస్తకాలు, బొమ్మల పుస్తకాలు చదవడం నేర్పించాలని అన్నారు.పిల్లలకు సెల్ ఫోన్ లు ఇచ్చి వారి భవిష్యత్ పాడు చేయవద్దని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఆటపాటలతో అందరిని అలరించారు.




## రామన్నపేట బార్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

**అధ్యక్షులుగా ఎంఎ మజీద్ రెండవసారి ఏకగ్రీవం**



**రామన్నపేట, మార్చి 27 (జనంసాక్షి):** రామన్నపేట బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. స్థానిక బార్ అసోసియేషన్ హాల్ లో న్యాయవాదుల సంఘం ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికల చీఫ్ అధికారిగా సీనియర్ న్యాయవాది వై కృష్ణారెడ్డి, ఎన్నికల అధికారిగా దంతూరి సత్తయ్య వ్యవహరించారు. అధ్యక్షులుగా ప్రముఖ సీనియర్ న్యాయవాది ఎంఏ మజీద్ రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అదేవిధంగా ఉపాధ్యక్షులుగా యాదాసు యాదయ్య, ప్రధాన కార్యదర్శిగా నకిరేకంటి మొగులయ్య, సంయుక్త కార్యదర్శిగా సంగిశెట్టి బాలరాజు, కోశాధికారిగా బి డేవిడ్, క్రీడ సంస్కృతిక కార్యదర్శిగా బి దినేష్ కుమార్, కార్యవర్గ సభ్యులుగా యేల్ల శ్రీశైలం, నోముల స్వామి, కూనూరు శ్రీనివాస్, గుంటోజు కనకాచారి ఎన్నికయ్యారు.

## మాజీ సర్పంచులు అరెస్ట్



**కనగల్లు. మార్చి 27 (జనంసాక్షి)** అసెంబ్లీ సమావేశాలను అడ్డుకుంటారని ముందస్తు చర్యలలో భాగంగా గురువారం ప్రతిపక్ష టిఆర్ఎస్ పార్టీ సర్పంచులను ముందస్తుగా పోలీసులు గృహ నిర్బంధంలోని అరెస్టు చేసి అనంతరం పోలీస్ స్టేషన్కు తరలించారు. అరెస్టు అయిన వారిలో తుర్కపల్లి మాజీ సర్పంచ్ ఆది మల్ల లింగయ్య, రామచంద్రాపురం మాజీ సర్పంచ్ మల్లేపల్లి అనిల్ కుమార్, పర్వతగిరి మాజీ సర్పంచ్ చెనగోని అంజమ్మ రామచంద్రం, లచ్చుగూడెం మాజీ సర్పంచ్ వంగాల కళావతి భాస్కర్ రెడ్డి లను అరెస్టు చేసి సొంత పూచీకతులపై విడుదల చేశారు. రావలసిన పెండింగ్ బిల్లులను తక్షణమే విడుదల చేసి రేవంత్ రెడ్డి ప్రభుత్వం తమ చిత్త శుద్ధిని నిరూపించుకోవాలని వారు డిమాండ్ చేశారు.

# సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

## క్రాంతి కుమార్.. ఎస్సై





**తుంగతుర్తి మార్చి 27 (జనంసాక్షి)**
సైబర్ నేరాలపై అవగాహన ప్రతి ఒక్కరు కలిగి ఉండాలని ఎస్సై క్రాంతి కుమార్ అన్నారు గురువారం మండల కేంద్రంలోని మైనార్టీ బాలుర గురుకుల పాఠశాల లో సైబర్ నేరాలపైన, ఆన్ లైన్ బెట్టింగ్, గంజాయి, డ్రగ్స్ మత్తుమందులపై, పోలీసు కళాభృందంతో విద్యార్థులకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా హెడ్ కానిస్టేబుల్ వెంకయ్య మాట్లాడుతూ జిల్లా ఎస్పి కె నరసింహ ఐపిఎస్ ఆదేశాల మేరకు సైబర్ నేరాలపై, ఆన్ లైన్ బెట్టింగ్స్,గంజాయి డ్రగ్స్ మత్తు మందులు, గుట్కాపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రతి గ్రామంలో, స్కూల్లో, కళాశాలలో చదువుకునే విద్యార్థులు, యువతి యువకులు ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలి, సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురికా వద్దన్నారు బ్యాంక్ ఖాతా, ATMకార్డ్ వివరాలు OTPవివరాలు ఇతరు లకు తెలుపవద్దని అన్నారు. ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావద్దని మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కోరారు సైబర్ మోసాలపై1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. అలాగే రోడ్డు నియమ నిబంధనలు తెలుసుకోవాలని అతివేగం ప్రయాణించవద్దు అని వేధింపులపై100 కు సమాచారం ఇవ్వాలని అన్నారు. ఎవరు కూడా వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దన్నారు. వ్యక్తిగత ఫోటోలను %ణా% లుగా పెట్టుకోవద్దని కోరారు .మొబైల్ యాప్ లలో వచ్చేటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చెయ్యొద్దు అని తెలిపారు. యువత చెడు వ్యసనాల బారిన పడొద్దు అన్నారు.గంజాయి మత్తు మందులకు సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిస్తే తప్పకుండా పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని తెలియజేశారు యువత లోన్ యాప్ లకు దూరంగా ఉండాలన్నారు. సామాజిక మాధ్యమాలకు రక్షణగా బలమైన పాస్వర్డ్లు పెట్టుకోవాలని అన్నారు. అనంతరం పోలీసు కళబృందం తో చక్కటి సాంస్కృతిక, పాటలతో విద్యార్థులకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో మైనార్టీ బాలుర గురుకుల ప్రిన్సిపల్ ఉమారెడ్డి, కానిస్టేబుల్ రవి కుమార్,రమేష్,సాయి, పోలీస్ కళాబృందం ఇన్చార్జ్ యల్లయ్య, గోపయ్య,ఈశ్వర చారి, కృష్ణ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు



# ప్రజా పాలనలో సంక్షేమ సంబరాలు

**ఆత్మకూరు యస్ మార్చి27(జనంసాక్షి) :**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలనలో సంక్షేమ సంబరాలుపల్లె పల్లెలలో జరుగుతున్నాయని తెలంగాణ సాంస్కృతిక సారథి జిల్లా టీమ్ లీడర్ పల్లెల లక్ష్మణ్ అన్నారు.గురువారం మండల పరిధిలోని దాచారం గ్రామం లో ఏర్పాటు చేసిన కళా జాత ప్రదర్శన అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాల తో ప్రతి గ్రామం లో సంక్షేమ సంబరాలు జరుగుతున్నాయని తెలిపారు ఉచిత గ్యాసు పంపిణీ చేయడం, మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, నిరుద్యోగ యువతకు రాజీవ్ యువ వికాసం పేరుతో రుణాలు అందించి ఆదుకోవడం జరుగుతుందని రైతులకు వ్యవసాయ దారులకు రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీ, కొత్త రేషన్ కార్డుల పంపిణీ, మరో మూడు రోజుల్లో ప్రారంభ మయ్యే రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ వంటి పథకాల తో ప్రజా పాలన లో ప్రజలకు అన్ని సౌకర్యాలు అందించే లక్ష్యం కృషి చేస్తున్నట్లు తెలిపారు డ్రగ్స్ గంజాయి పట్ల అప్రమత్తంగా ఉండాలని మత్తు పదార్ధాలతో యువత తమ భవిష్యత్ ను కోల్పోవద్దని చెప్పారు. ఈ కార్యక్రమం లో సారథి కళా కారులు గంట భిక్ష పతి, వేముల శ్రవణ్,పల్లెల రాము, కుంద మళ్ళ నాగలక్ష్మి, వంటే పాక ప్రియాంక,మేడి ఇంద్రజ, మేడి ప్రియదర్శిని గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# అందరికీ సమ న్యాయం జరిగేలా చూడాలి

పేదల పై జరుగుతున్న దాడులను అరికట్టండి

డాల్ఫిన్ హొటల్ ,స్వర్ణ గిరి, ఎల్లమ్మ టెంపుల్స్ ప్రాంతంలో ట్రాఫిక్ నియంత్రణకు చొరవ తీసుకోవాలి

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల దృశ్య గ్రామాలలో పోలీస్ పికెటింగ్ లు ఏర్పాటు చేయాలి

మత్తు పదార్ధాలు విక్రయిస్తున్న ముఠాల పై కఠిన చర్యలు

నూతన డీసీపీ ఆకాంక్ష యాదవ్ ను సన్మానించి న సందర్భంలో, పలు సమస్యలను దృష్టికి తీసుకువచ్చిన సంఘాల నాయకులు

**భువనగిరి కలెక్టరేట్,మార్చి 27 (జనంసాక్షి)**
అందరికీ సమన్యాయం జరిగేలా చూడాలని , డిసిపి అకాంక్ష యాదవ్ ను ఎస్, ఎస్టీ, బీసీ సంఘాల నాయకులు కోరారు .
గురువారం నూతన డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ ను మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఎస్సీ ఎస్టీ బీసీ పేద వర్గాల ప్రజలపై జరుగుతున్న దాడులను అరికట్టాలి అని తెలిపారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల లో ఎటువంటి రాజకీయ ఒత్తిడిల కు ప్రజలు తలొగ్గకుండా ,గ్రామాలలో పోలీస్ పికటింగులు ఏర్పాటు చేయాలని అన్నారు. పట్టణంలోని స్వర్ణగిరి దేవాలయం, ఎల్లమ్మ గుడి, డాల్ఫిన్ హొటల్ ప్రాంతంలో ట్రాఫిక్ సమస్య ప్రమాద కరంగా మారడంతో ప్రత్యేక చొరవతో చర్యలు తీసుకోవాలన్నారు. మత్తు పదార్థాలు విక్రయిస్తున్న ముఠాలపై కఠిన చర్యలు తీసుకోవాలి అన్నారు. మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని తీసుకువచ్చారు.కార్యక్రమంలో బి ఎస్ పి రాష్ట్ర నాయకుడు బట్టు రామచంద్రయ్య, సామాజికవేత్త కొడారి వెంకటేష్ , బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీ రాందేవ్ యాదవ్,
ఎడ్ల మహాలింగం,శరత్ యాదవ్, ధనంజన్న, వట్టెం మధు,సాయిరాం, శంకర్,వంశీ, హరికృష్ణ గౌడ్,మహేష్, తదితరులు పాల్గొన్నారు





# ప్రజా నాయకుడు మైసయ్య గౌడ్

## ఎమ్మెల్సీ అంజి రెడ్డి

**నల్గొండ బ్యూరో,మార్చి,27 జనం సాక్షి**
నల్లగొండ జిల్లాలో ప్రజల సమస్యల కొరకు పాటుపడిన ప్రజల నాయకుడు గుండగోని మైసయ్య గౌడని ఉమ్మడి కరీంనగర్ నిజాంబాద్ జిల్లాల ఎమ్మెల్సీ అంజిరెడ్డి అన్నారు.మైసయ్య గౌడ్ 27వ వర్ధంతి సందర్భంగా గురువారం కుటుంబ సభ్యులతో కలిసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూనల్గొండ జిల్లా ఒక గొప్ప జాతీయ నాయకుడిని కోల్పోయిందని,నమ్ముకున్న సిద్ధాంతం కోసం ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొని తన ప్రాణాలను సైతం పణంగా పెట్టి ప్రజాసేవలో అహర్నిశలు శ్రమించిన నాయకుడు గుండగోని మైసయ్య గౌడ్ అన్నారు.బడుగు,బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడి, పేద ప్రజలకు పెన్నిధిగా నిలిచారని తెలిపారు. ఆయన ఆశయం కోసం ప్రతి కార్యకర్త నల్గొండ జిల్లాలో కాషాయజెండా గెలిపించడం కోసం పని చేయాలని కోరారు.బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మైసయ్య గౌడ్ తన రాజకీయ జీవితంలో అనేక అడ్డంకులను అధిగమించి,నిస్వార్థ సేవను తన లక్ష్యంగా చేసుకున్నారని చెప్పారు.దేశద్రోహుల కుట్రలకు ఎదురొడ్డి,ఎన్నో దాడులను తట్టుకుని,చివరకు నక్సలైట్ల చేతిలో ప్రాణాలు కోల్పోయారని పేర్కొన్నారు.ఆయన కలలు మనందరికీ మార్గదర్శకంగా నిలుస్తాయన్నారు. అనంతరం బిజెపి నల్గొండ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ మహంకాళి జిల్లా అధ్యక్షులు గుండగోని భరత్ గౌడ్,బిజెపి రాష్ట్ర కార్యదర్శి మాదగోని శ్రీనివాస్ గౌడ్,సూర్యాపేట జిల్లా అధ్యక్షులు చల్ల శ్రీలత రెడ్డి, జాతీయ కిసాన్ మోర్చ నాయకులు గోలి మధుసూదన్ రెడ్డి,బిజెపి రాష్ట్ర నాయకులు వీరెల్లి చంద్రశేఖర్,గుండగోని గిరిబాబు,దోనూరు వీరా రెడ్డి,సాధినేని శ్రీనివాస్,బిజెపి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ శ్రీ బండారు ప్రసాద్,పట్టణ కౌన్సిలర్స్,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రవీణ్ పగడాల మృతిపై సమగ్ర విచారణ జరపాలి

## నియోజకవర్గ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు బిషప్ సుదర్శనం




**మునగాల, మార్చి 27(జనంసాక్షి):**
క్రైస్తవ ప్రబోధకుడు, గ్రంథాల పరిశోధకుడిగా పేరొంది హైదరాబాద్ నగర కేంద్రంగా చేసుకొని ప్రపంచవ్యాప్తంగా సువార్తికుడిగా పని చేస్తున్న పగడాల ప్రవీణ్ గత మంగళవారం తెల్లవారుజామున అనుమానాస్పద స్థితిలో రాజమండ్రి సమీపంలో మరణించడం క్రైస్తవ లోకానికి తీరని లోటని, ప్రవీణ్ పగడాల మృతిపై సమగ్ర విచారణ జరపాలని కోదాడ నియోజకవర్గ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు బిషప్ డాక్టర్ జె. సుదర్శనం అన్నారు. గురువారం మునగాల మండల కేంద్రంలో శాంతిర్యాలీ నిర్వహించి, ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం బిషప్ డాక్టర్ జె. సుదర్శనం మాట్లాడుతూ, ప్రవీణ్ పగడాల మృతి రెండు తెలుగు రాష్ట్రాల్లో మాత్రమే కాదు గాని ప్రపంచ వ్యాప్తంగా ఆయన మృతిపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయని, ఇది మతఛాంద సవాదులు చేసిన కుట్రలో భాగమేనని ఆయన దుయబట్టారు. పగడాల ప్రవీణ్ మృతిపై ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పోలీసులు సమగ్ర విచారణ జరిపి, ప్రవీణ్ హత్యకు కారణమైన దుండగులను కఠినంగా శిక్షించాలని ఆయన ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇలాంటి పరిణామాలు మరల పునరావృతం కాకుండా రాష్ట్రంలో క్రైస్తవ మందిరాలకు, క్రైస్తవ పాస్టర్లకు తగు రక్షణ కల్పించి న్యాయం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రైస్తవ మీడియా కన్వీనర్ జె జె శామ్యూల్ సన్, మునగాల మండల పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్ష కార్యదర్శులు ఆదాము, సామ్యూల్ పీటర్, మండల సామాజిక కార్యకర్త గంధం సైదులు, కోదాడ టాన్ అధ్యక్షులు పి. పాల్ చారి, మోతే మండల అధ్యక్షులు ఎల్. లాజర్, పాస్టర్లు డేవిడ్ రాజు, జె. లుకా, వసంత్, ఓబద్య, ఎం.రాజేష్, జె.సమూయేలు,అబ్రాహాముురాజు, రక్షకన్, విలియమ్స్, ఇ. ఉదయ్, క్రైస్తవులు, యూత్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రశ్నించే గొంతు పై అట్రాసిటీ కేసుల ప్రయోగం

**◆అట్రాసిటీ చట్టాన్ని దుర్వినియోగం చేస్తున్న అధికార పార్టీ నాయకులు ◆మేం తలచుకుంటే మండలంలో కూడా తిరుగలేరు ◆ఎమ్మెల్యే మనుషులం. మా మాటే వేదం అని ◆హాల్ చల్ చేస్తున్న ఓ నాయకుడు..**

**మర్రిగూడ, మార్చి27 (జనంసాక్షి)**

అట్రాసిటీ చట్టాన్ని దుర్వినియోగం చేస్తున్న అధికార పార్టీ నాయకులు, మర్రిగూడ మండలం లోని కొందరు స్వార్థపూరితంగా రాజకీయంగా, ప్రశ్నించే గొంతు పై కక్ష సాధింపుగా అట్రాసిటీ చట్టాన్ని ఆయుధంగా ములుచుకొని బెదిరింపు చర్యలకు దిగుతున్నారు, ఎమ్మెల్యే మనసుల మంటూ అధికారులను, విలేకరులను బెదిరిస్తున్న వైనం, వారి ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా పోవడంతో మండలంలో కాంగ్రెస్ పార్టీపై తీవ్రంగా విమర్శలు వస్తున్నాయి, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులో దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు సంచలన వ్యాఖ్యలు చేసింది. కులం పేరుతో దూషించాడని నిరూపించేందుకు నిందితుడు ప్రజా క్షేత్రంలో బహిరంగంగా బాధితుడిని దూషించినట్లుగా నిరూపించాలని స్పష్టం చేసింది, వచ్చే ఫిర్యాదులపై కూడా అధికారులు దృష్టి సారించవలసిన అవసరం ఉంది. ప్రతి పనిలో ప్రజలకు అడ్డు తలుగుతూ రాజకీయం చేస్తున్నారు, ప్రజల సమస్యలు పరిష్కరించడం చేతకాదు,కొత్తగా లేనిపోని సమస్యలను సృష్టిస్తున్నారు, అభివృద్ధి నిధులు తేవడం చేతకాదు, అడ్డదారుల రాజకీయాలు చేస్తూ పార్టీ ప్రతిష్టతను పూర్తిగా దిగజారుస్తున్న వైనం, ఇలాంటి నాయకులను ప్రోత్సహిస్తే భవిష్యత్తులో పార్టీ మనవడకే ప్రమాదం ఉన్నట్లు మండల ప్రజలు చర్చించు కుంటున్నారు, ఎమ్మెల్యే పేరు వాడుకొని అక్రమ పైరవీలు చేస్తున్న నాయకులు, అధికారులను ,ప్రశ్నించే గొంతులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు, బహిరంగంగా ఓ నాయకుడు మంగళవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో, అధికారుల ముందే మేము తలుచుకుంటే మండలంలో కూడా తిరగలేరని, మేం ఎమ్మెల్యే మనుషులం అట్రాసిటీ కేసుల పెట్టి జైల్లో వేస్తాం, అని సవాళ్లు విసురుతున్న అధికార పార్టీ నాయకుడు, ఒక విలేకరిని దూషించడంపై తీవ్రంగా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి, ఆ నాయకుని పై గ్రామం లో అనేక అవినీతి ఆరోపణలు, బెదిరింపులు, అక్రమ కేసులు పెట్టడంలో సిద్ధస్తుడని మండల ప్రజలు చర్చించు కుంటున్నారు, ఇలాంటి వారి వల్లనే పార్టీకి ,ఎమ్మెల్యేకు చెడ్డ పేరు వస్తుందని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు, ఇలాంటి వారిని పార్టీకి దూరంగా పెట్టాలని, ప్రజలు చర్చించుకుంటున్నారు.



## సంకల్ప హాస్పిటల్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహణ

**కోదాడ,జనంసాక్షి:**

కోదాడ పట్టణంలోని సంకల్ప హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో కోదాడ మండల పరిధిలోని కూచిపూడి రెవిన్యూ తండ్యగ్రామ శివారులో గల అల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీ నందు మెడికల్ క్యాంప్ గురువారం నిర్వహించారు. డా. అపూర్వ గుప్త ఆధ్వర్యంలో మహిళలకు సంబంధించిన అన్ని రకాల స్త్రీ సంబంధ సమస్యలపై అవగాహకల్పించారురు. ఈ సందర్భంగా డాక్టర్ అపూర్వ మాట్లాడుతూ... మహిళలకు వచ్చే వివిధ రకాల స్త్రీ సంబంధ సమస్యలు పట్ల అందరూ అవగాహన కలిగి ఉండాలి అన్నారు. వివిధ రకాల జాగ్రత్తలు తీసుకోవడం వలన కొన్ని రకాల సమస్యలను దూరం చేయవచ్చు అని తీసుకుని ఆహార నియమాల పట్ల తగు జాగ్రత్తలు వహించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్టరీ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎస్వీ ప్రసాద్, డాక్టర్ విజయకుమార్, డాక్టర్ అశ్విని సంకల్ప హాస్పిటల్ మేనేజర్ రంజిత్ కుమార్ హాస్పటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగులకు ఉపయోగపడేలా టీజీఓ డైరీ



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**

టీజీఓ ఆధ్వర్యంలో రూపొందించిన 2025 సంవత్సరపు డైరీ ప్రభుత్వ ఉద్యోగులకు ఎంతో ఉపయోగపడేలా ఉందని నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజనీర్ ఓవి రమేష్ బాబు అన్నారు.గురువారం సంఘం ప్రధాన కార్యదర్శి భూక్య పాండు నాయక్,నాయకులు జిల్లాలోని పలువురు అధికారులకు డైరీ, క్యాలెండర్ ను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉన్నాధికారుల చరవాణి నెంబర్లతో పాటు అధికారులకు కావాల్సిన సమాచారం డైరీలో పొందుపర్చడం అభినందనీయమని అన్నారు.అనంతరం కలెక్టరేట్ లో పలు శాఖల అధికారులకు డైరీ, క్యాలెండర్ ను అందజేశారు.ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ ఇంజనీర్ శివ ధరమ్ తేజ, అధికారులు, సంఘం నాయకులు హరికృష్ణ, రవి కిషన్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ రాజు, గురువయ్య, స్వప్న, మల్సూర్, లింగయ్య, ఉమామహేశ్వర్, సురేష్, చరణ్, సంధ్యారాణి, సాహితి, ప్రశాంతి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ బంగారు మైసమ్మ తల్లి జాతరకు సిద్ధం

**- తేదీలు ఖరారు చేసిన ఆలయ కమిటీ...**

**- మే నెలలో మూడు రోజుల పాటు సాగనున్న అమ్మవారి జాతర..**

**మిర్యాలగూడ, మార్చి 27 (జనంసాక్షి):**



మండల పరిధిలోని కల్లేపల్లి గ్రామంలో వేంచేసి యున్న శ్రీ బంగారు మైసమ్మ అమ్మవారి దేవస్థానంలో రెండు సంవత్సరముల కొకసారి నిర్వహించే జాతరను ఈ సంవత్సరం జాతరను నిర్వహించడం జరుగు తుందని ఆలయ కమిటీ తెలియజేశారు. శ్రీ అమ్మవారి జాతర ఉత్సవము లను మే 17 నుండి 19 వరకు మూడు రోజులు నిర్వహించుటకు గురువారం నాడు శ్రీ అమ్మవారి ఆలయ మండపం నందు ఆలయ చైర్మన్ ధీరావత్ దస్రు నాయక్ అధ్యక్షతన ఆలయ పూజారులు, అమ్మవారి వంశస్థులు, గ్రామ పెద్దల సమక్షంలో జరిగిన సమావేశం నందు జాతర తేదీలు నిర్ణయించినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి గుజ్జుల కొండారెడ్డి తెలియజేశారు. ఇట్టి సమావేశంలో మాజీ సర్పంచ్ జనార్ధన్ నాయక్,మాజీ ఎంపీటీసీ నెహ్రూ నాయక్,మాజీ సర్పంచ్ లింగా నాయక్,మాజీ దేవాలయ చైర్మన్ లు పాచ్చు నాయక్,భాషా నాయక్,ఆలయ పూజారులు వెంకటేశ్వర్లు నాయక్, లింగా నాయక్,రామ్మోహన్ నాయక్, మాలు నాయక్, సైదా నాయక్, మాన్యా నాయక్, రామారావు నాయక్, మొదలగువారు అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు..



## సీఎం సహాయ నిధి.. పేదలకు గొప్ప వరం

**మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో**

**మర్రిగూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామదాస్ శ్రీనివాస్**

**మర్రిగూడ, మార్చి27 (జనంసాక్షి)**

సీఎం సహాయనిధి పేద ప్రజలకు గొప్ప వరమని మర్రిగూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామదాస్ శ్రీనివాస్ అన్నారు, నల్లగొండ జిల్లా మర్రిగూడ మండల కేంద్రంలో లబ్ధిదారులకు మంజూరైన చెక్కులను మండల అధ్యక్షుడు రాందాస్ శ్రీనివాస్ పంపిణీ చేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మంజూరు అవుతున్న సీఎం సహాయ నిధి పేద ప్రజలకు గొప్ప వరమని వైద్యం పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పార్టీలకు అతీతంగా కేవలం అర్హులు ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందిస్తున్నామని అన్నారు యారగాండ్లపల్లి గ్రామానికి చెందిన ఏడుదొడ్ల బాల్ రెడ్డి 19.000 రూపాయలు. తోడేటి యాదయ్య 60.000, బట్లపల్లి గ్రామానికి చెందిన సురిగి చంద్రమ్మ 48.000 రూపాయలు ,కేశగోని నారాయణ 19.000 రూపాయల చెక్కులను పంపిణీ చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో మాల్ మార్కెట్ వైస్ చైర్మన్ నక్క శ్రీను యాదవ్. నాంపల్లి మర్రిగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెనమనేని రవీందర్రావు, మాల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ జమ్ముల వెంకటేష్ గౌడ్ ,మాజీ ఎంపీటీసీలు ఎరుపుల శ్రీశైలం, వెంకటపేట బాలయ్య. మాజీ సర్పంచులు మాస శేఖర్ పాక నగేష్ యాదవ్. జంగిలి రవి, ఐతపాక జంగయ్య. కాంగ్రెస్ నాయకులు నక్క తిరుపతయ్య, రావుల రాములు గౌడ్,మాధగోని మహేష్ గౌడ్,మేతరీ శంకర్,బడేటి వెంకటేష్,సెలుఓజు భిక్షమాచారి, గ్యార వెంకటేష్, లపంగి యాదయ్య,తదితరులు పాల్గొనడం జరిగింది.

## అంబేద్కర్ విగ్రహం ఊరి నడిబొడ్డున.. ఊరి చివర నా

**అంబేద్కర్ కు మీరిచ్చే గౌరవం ఇదేనా..**

**ఊరి నడిబొడ్డు నే అంబేద్కర్ విగ్రహం నిర్మిస్తాం**

**నామాపురం మాజీ ఎంపీటీసీ సరిత నగేష్**

మర్రిగూడ, మార్చి 27 ( జనం సాక్షి) : అంబేద్కర్ విగ్రహం ఊరి నడిబొడ్డు నే అంబేద్కర్ విగ్రహం నిర్మిస్తామని నామాపురం మాజీ ఎంపీటీసీ సరిత నగేష్ అన్నారు, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహాత్మునికి మీరిచ్చే గౌరవం ఇదేనా, ఊరి చివర నా అంబేద్కర్ విగ్రహాన్ని ఎలా నిర్మిస్తారని నామాపురం మాజీ ఎంపీటీసీ సరిత నగేష్ ఆవేదన వ్యక్తం చేశారు, ఉన్నత వర్గాలు ఎన్ని కుట్రలు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని ఊరి మధ్యలోనే గొప్పగా నిర్మిస్తామని అన్నారు, గురువారం ఇందుర్తి ,మేటి చందాపురం గ్రామంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మరియు జ్యోతిరావు పూలే విగ్రహాల నిర్మాణం కోసం భూమి పూజ నిర్వహించారు, గ్రామంలో కొద్దిసేపు ఉద్రిక్తత వాతావరణం ఏర్పడింది ఇరువర్గాల మధ్య ఘర్షణ వాతావరణం ఏర్పడింది, స్థానిక పోలీసులు కలగచేసుకొని విగ్రహాన్ని ఎవరు నిర్మించాలన్న జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి అనుమతులు తీసుకోవాలని కోరారు, దీంతో వివాదం సద్దుమణిగింది.

## మందుల సామేలుకు మంత్రివర్గంలో స్థానం కల్పించాలి

**చింతకుంట వెంకన్న మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్**

**తుంగతుర్తి మార్చి 27 (జనం సాక్షి)**



త్వరలో ప్రకటించే మంత్రివర్గంలో దళిత సామాజిక వర్గానికి చెందిన తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలుకు మంత్రివర్గంలో స్థానం కల్పించాలని తుంగతుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న అన్నారు. గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేస్తున్న మందుల సామేలుకు మంత్రివర్గంలో స్థానం కల్పించాలని అన్నారు. 10 సంవత్సరాల టిఆర్ఎస్ పాలన కాలంలో తుంగతుర్తి నియోజకవర్గం అన్ని రంగాల్లో వెనకబడిపోయిందని అన్నారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన సంవత్సరంలో నియోజకవర్గాన్ని 1400 కోట్లతో అభివృద్ధి పనులు చేసిన ఘనత సామేలుకే దక్కిందన్నారు. నిత్యం నియోజకవర్గ అభివృద్ధి కోసం పరితపిస్తున్న సామేలు చాలాసార్లు ముఖ్యమంత్రి కలిసి నియోజకవర్గ అభివృద్ధి కోసం అత్యధిక నిధులు కేటాయించాలని కోరిన ఎమ్మెల్యేగా నిలిచాడని అన్నారు సుమారు 33 లక్షల మంది మాదిగలు ఉన్నా తెలంగాణ రాష్ట్రంలో రేపు ప్రకటించే మంత్రివర్గ విస్తరణలో మాదిగలకు మంత్రివర్గంలో స్థానం కల్పించాలని ఆయన కోరారు. సౌమ్యులు. మృదు స్వభావి. రైతు బిడ్డ నియోజకవర్గం పై పూర్తిగా పట్టు ఉన్నటువంటి వ్యక్తి. వారంలో ఐదు రోజులు శాసనసభ నియోజకవర్గంలో తిరుగుతూ ప్రజల కష్టాలను నష్టాలను తెలుసుకొని వాటి పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్నటువంటి వ్యక్తి అని అన్నారు సీఎంవో కార్యాలయం చుట్టూ తిరిగి నియోజకవర్గానికి కావలసినటువంటి నిధులను తీసుకురావడంలో ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి అదే విధంగా పూర్తి మంత్రివర్గాన్ని కలిసి తమ ప్రాంతానికి అభివృద్ధి పనులు తీసుకొస్తున్నటువంటి ఎమ్మెల్యే మందుల సామ్యూల్ అని అన్నారు. నిరంతరం అసెంబ్లీలో తుంగతుర్తి ప్రాంత కష్టా లను నష్టాలను గౌరవ ముఖ్యమంత్రివర్యులు మంత్రివర్గానికి గౌరవ స్పీకర్కు తెలియజేస్తూ వాటి అమలుకు కృషి చేస్తున్న వ్యక్తి మా ఎమ్మెల్యే శామ్యూల్ ఇలాంటి వ్యక్తికి మంత్రివర్గంలో స్థానం కల్పించాలని కోరారు విద్యార్థులు చదువుకొని. చదువులో రాణించాలని ఏకైకలక్ష్యంతో తిరుమలగిరిలో ప్రభుత్వ కళాశాల ఏర్పాటు ఏర్పాటు చేయడమే కాకుండా శాశ్వత భవన నిర్మాణాన్ని మంజూరు చేయాలని ముఖ్యమంత్రి కి విన్నవించాడని అన్నారు సుమారు 300 కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ స్కూలు తో పాటు నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టాడని అన్నారు ఇప్పటికైనా కాంగ్రెస్ అధిష్టానం మాదిగ సామాజిక వర్గానికి చెందిన మందుల సామేలుకు మంత్రి పదవి ఇవ్వాలని కోరారు.